www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 132 | గురువారం | 27 - 03 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

## కేసీఆర్, హరీష్ రావులను విమర్శించే అర్హత కాంగ్రెస్ నాయకులకు లేదు :



3

## బస్సు వెనుక విద్యార్థిని పరుగులు

తొలిఅడుగు, చెన్నై: ఆగకుండా వెళ్లిన ప్రభుత్వ బస్సు వెనుక ప్లస్ టూ విద్యార్థిని పరుగులు తీస్తూ వెళ్లిన దృశ్యం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. తిరుపత్తూర్ జిల్లా వాణియంబాడి బస్టాండ్ నుంచి మంగళవారం ఉదయం ఆలంగాయం వైపుకు ప్రభుత్వ బస్సు బయల్దేరింది. ఆ బస్సు కొత్తకోట బస్టాండ్ సమీపిస్తుండగా, ప్లస్ టూ పబ్లిక్ పరీక్షలకు వెళ్తున్న ప్లస్ టూ విద్యార్థిని బస్సు ఆపాలంటూ చేతులు ఊపింది. కానీ, డ్రైవర్ బస్సు ఆపకుండా ముందుకు వెళ్లడంతో, దిగ్భ్రాంతికి గురైన

2



## 7 అడుగుల గొయ్యి తీసి..

తొలిఅడుగు, చండీగఢ్ : ఎంతో డీసెంట్ కనిపించే ఓ వ్యక్తి మూడో కంటికి తెలియకుండా ఓ వ్యక్తిని సజీవ సమాధి చేశాడు. భార్యపై అనుమానం పెంచుకుని ఇంతటి దారుణానికి పాల్పడ్డాడు. ముందుగా బాధితుడిని కిడ్నాప్ చేసి, అనంతరం ఏడు అడుగుల లోతైన గొయ్యిలో సజీవంగా పాతిపెట్టాడు. నేరం జరిగిన మూడు నెలల తర్వాత మార్చి 24న మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకోవడం ఈ దారుణం వెలుగు చూసింది. ఈ షాకింగ్ ఘటన హర్యానాలోని చార్కి దాద్రిలో చోటు చేసుకుంది.

2



### ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

# ఉప ఎన్నికలు రావు

- బెట్టింగ్ యాప్‌లు, ఆన్‌లైన్ గేమ్‌లపై కఠిన చర్యలు
- పెట్టుబడులను అడ్డుకునేందుకు యత్నిస్తున్నారు.. వారి పోటీ తలనొప్పిగా మారింది
- శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు



తొలిఅడుగు, హైదరాబాద్ : రాష్ట్రంలో ఉప ఎన్నికలు వచ్చే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలెవరూ ఈ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వచ్చే వారమే రాష్ట్రంలో ఉప ఎన్నికలు వస్తాయంటూ బీఆర్ఎస్ నేతలు ఊదరగొడుతున్నారని, కానీ.. ఎట్టి పరిస్థితుల్లోనూ రావని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో ఉన్న రాజ్యాంగమే ఇప్పుడు కూడా ఉందని, స్పీకర్ వ్యవస్థ, చట్టం అవే ఉన్నాయని, ఏవీ మారలేదని గుర్తు చేశారు. అలాంటిది.. బీఆర్ఎస్ హయాంలో పార్టీలు మారిన నేతల విషయంలో రాని ఉప ఎన్నికలు ఇప్పుడెలా వస్తాయని ప్రశ్నించారు. బుధవారం శాసన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇక బెట్టింగ్

2

## పాస్టర్ ప్రవీణ్ మృతిపై..
# విచారణకు సీఎం ఆదేశం

- రాజమండ్రిలో పాస్టర్లు, క్రైస్తవులు, దళిత సంఘాల ఉద్రిక్తత



తొలిఅడుగు, అమరావతి : హైదరాబాద్‌కు చెందిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. పాస్టర్ మృతి ఘటనపై అన్ని కోణాల్లో విచారణ జరపాలని సీఎం ఆదేశించారు. ఈ విషయంపై డీజీపీ హరీష్ కుమార్ గుప్తాతో ముఖ్యమంత్రి మాట్లాడారు. చాగల్లులో జరిగే క్రైస్తవ సభలకు హాజరయ్యేందుకు రాత్రి ద్విచక్ర వాహనంపై రాజమండ్రి వస్తుండగా ప్రవీణ్ పగడాల అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయం తెలిసిందే. పాస్టర్ పగడాల ప్రవీణ్ హఠాన్మరణం దిగ్భ్రాంతికి గురి చేసిందని మంత్రి లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యులకు మంత్రి తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో రోడ్డు ప్రమాదంగా గుర్తించారని.. వివిధ

2


# రారెత్తిస్తున్న ఎండలు..

- రెండు రాష్ట్రాల్లో 40 డిగ్రీల ఉష్ణోగ్రతలతో జనం అల్లాడుతున్న జనం

తొలిఅడుగు, హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. ఉదయం తొమ్మిది దాటితే చాలు.. ఎండవేడిమికి బయటకు వెళ్లలేని పరిస్థితి ఉంది. రెండు రాష్ట్రాల్లో 40 డిగ్రీల ఉష్ణోగ్రతలతో జనం అల్లాడుతున్నారు. ఒకవైపు ఎండవేడిమి, మరోవైపు ఉక్కపోతతో చుక్కలు చూస్తున్నారు. ఈ క్రమంలోనే.. ద్రోణి ప్రభావంతో కొన్ని ప్రాంతాల్లో చెదురుమదురు వర్షాలు కురిశాయి.. దీంతో కాస్త ఉపశమనం కలిగినట్లయింది.. భిన్న వాతావరణ పరిస్థితుల మధ్య.. వాతావరణ శాఖ కీలక ప్రకటన జారీ చేసింది. ఇవ్వాల్టి నుంచి భానుడు మరింత ప్రతాపం చూపిస్తాడని పేర్కొంది..

**- తెలంగాణలో వాతావరణం ఇలా..**

దక్షిణ ఛత్తీస్ ఘడ్ నుండి మధ్య మహారాష్ట్ర, ఉత్తర కర్ణాటక మీదుగా ఉత్తర తమిళనాడు వరకు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ రోజు నుంచి క్రమేపి రెండు నుండి మూడు డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. తెలంగాణలోని అన్ని జిల్లాలలో వడగాలులు తీవ్రత పెరిగే అవకాశం ఉందని తెలిపింది. బుధవారం గరిష్టంగా అదిలాబాద్‌లో 39.3



2

### సొరంగం ప్రమాదంపై
# కీలక ప్రకటన



- ఎన్డీఎస్ఏ తుది నివేదిక వచ్చాక మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులపై దృష్టి సారిస్తామన్న మంత్రి

తొలిఅడుగు, మేడిగడ్డ బ్యారేజీకి సంబంధించిన విజిలెన్స్ నివేదిక అందినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఎన్డీఎస్ఏ తుది నివేదిక అందిన వెంటనే మరమ్మతులపై దృష్టి సారిస్తామని ఆయన

2

### హత్య కేసులో
## పూజారికి జీవిత ఖైదు



తొలిఅడుగు, హైదరాబాద్ : హైదరాబాద్ సరూర్‌నగర్‌లో యువతి అప్సర హత్య కేసులో రంగారెడ్డి కోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ఈ కేసులో నిందితుడు సాయి కృష్ణకు జీవిత ఖైదు విధిస్తూ

2

## వీధి దీపాల నిర్వహణకు యాప్

తొలిఅడుగు, హైదరాబాద్ : గ్రేటర్ హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో అంధకారం నెలకొందన్న ఫిర్యాదుల నేపథ్యంలో జీహెచ్ఎంసీ దిద్దుబాటు చర్యలకు శ్రీకారం చుట్టింది. వీధి దీపాల మెరుగైన నిర్వహణకు సాంకేతికత వినియోగించాలని నిర్ణయించింది. ఇందుకోసం ప్రత్యేకంగా మొబైల్

2




## మాజీ మంత్రి కొడాలి నానికి అస్వస్థత

తొలిఅడుగు, హైదరాబాద్ : వైసీపీ కీలక నేత, మాజీ మంత్రి కొడాలి నాని అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయన హైదరాబాద్ ఏఐజీ ఆస్పత్రిలో చేరారు. గత రాత్రి (మంగళవారం) ఆయనకు గ్యాస్ట్రిక్ సమస్య తలెత్తడంతో ఆస్పత్రిలో చేరారు. అయితే ఆయనకు గుండె సంబంధిత సమస్య ఉందని గుర్తించిన వైద్యులు చికిత్స



2

## బస్సు వెనుక విద్యార్థిని పరుగులు

మొదటి పేజీ తరువాయి

విద్యార్థిని పరీక్షకు సకాలంలో హాజరుకాలేను అనే భయంతో బస్సు వెనుక పరుగులు తీసింది. కొద్ది దూరం వెళ్లిన తర్వాత డ్రైవర్ బస్సును ఆపడంతో, సదరు విద్యార్థిని బస్సు ఎక్కింది. విద్యార్థిని బస్సు వెనుక వేగంగా పరుగులు తీస్తున్న దృశ్యం సామాజిక మాధ్యమాల్లో వెలువడింది. ఈ వ్యవహారంపై దృష్టి సారించిన రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (విల్లుపురం రీజియన్) మేనేజింగ్ డైరెక్టర్, పరీక్ష రాసేందుకు పాఠశాలకు వెళ్లేందుకు వేచి ఉన్న విద్యార్థిని బస్సులో ఎక్కించుకోని కారణంగా డ్రైవర్ మునిరాజ్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

## 7 అడుగుల గొయ్యి తీసి..



అసలేం జరిగిందంటే.. రోహ్‌తక్‌లోని ఓ ప్రైవేట్ యూనివర్సిటీలో జగదీప్ అనే వ్యక్తి యోగా టీచర్‌గా పనిచేస్తున్నాడు. అయితే గతేడాది డిసెంబర్ 24న విధులు ముగించుకుని ఇంటికి తిరిగి వస్తుండగా జగదీప్‌ను గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేశారు. నిందితుడు అతని చేతులు, కాళ్లు కట్టేసి, శబ్దం చేయకుండా నోటికి టేపులు కట్టాడు. ఆ తర్వాత అతన్ని నిర్జన ప్రదేశంలో ఉన్న ఓ పొలం వద్దకు తీసుకెళ్లారు. అక్కడ నిందితుడు లోతైన గొయ్యి తవ్వి ఉండటం చూశాడు. బోరుబావి కోసం తవ్విన ఆ గుంతలో జగదీప్‌ను సజీవంగా పాతిపెట్టాడు. అనతరం ఏమీ ఎరగనట్లు ఇంటికి పోయాడు. అయితే కిడ్నాప్ జరిగిన 10 రోజుల తర్వాత ఫిబ్రవరి 3న జగదీప్ మిస్సింగ్ కేసు స్థానిక పోలీస్ స్టేషన్‌లో నమోదైంది. పోలీసులు మూడు నెలల పాటు దర్యాప్తు చేశారు.

జగదీప్ కాల్ రికార్డులు ఈ కేసులో కీలకమైన ఆధారంగా నిలిచాయి. ఫోన్ కాల్స్ ఆధారంగా ధరంపాల్, హర్దీప్ అనే ఇద్దరు అనుమానితులను పోలీసులు అరెస్టు చేసినట్లు సీనియర్ పోలీసు అధికారి కుల్దీప్ తెలిపారు. విచారణలో నిందితులు హత్యకు సంబంధించిన భయంకరమైన వివరాలను వెల్లడించారు. జగదీప్ అద్దెకు ఉంటున్న భవనంలోనే నివసిస్తున్న ఒక మహిళతో అతడు వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. ఈ సంబంధం ఆ మహిళ భర్తకు తెలియడంతో.. అతడే ఈ హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. జగదీప్‌ను సజీవంగా పాతిపెట్టడానికి ముందు అతడిపై దాడి చేశారా? కత్తులతో పొడిచారా? అనే దానిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## సొరంగం ప్రమాదంపై కీలక ప్రకటన

స్పష్టం చేశారు. శాసనసభలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు లేవనెత్తిన అంశాలపై మంత్రి వివరణ ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఆనకట్టల రూపకల్పన, నిర్మాణం, నిర్వహణలో తీవ్రమైన లోపాలు ఉన్నట్లు ఆయన వెల్లడించారు. డీపీఆర్‌లో షీట్ పైల్స్ పేర్కొన్నప్పటికీ, నిర్మాణంలో సీకెంట్ పైల్స్ ఉపయోగించారని తెలిపారు. ఎస్ఎల్‌బీసీ సొరంగంలో జరిగిన ప్రమాదం దురదృష్టకరమని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రపంచ స్థాయి నిపుణులను భాగస్వాములను చేసి సహాయక చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన మూడు గంటల్లోనే తాను స్వయంగా అక్కడకు చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించానని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా రెండు రోజుల క్రితం పరిస్థితిని సమీక్షించి, సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారని తెలిపారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదం తాత్కాలిక అవరోధమని, దీనిని పూర్తి చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఆయన స్పష్టం చేశారు. తమ్మిడిహట్టి ఆనకట్ట నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్థిక, సాంకేతిక పరిశీలన ప్రస్తుతం కొనసాగుతోందని తెలిపారు. వీలైనంత త్వరగా పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. తక్కువ ఖర్చుతో, త్వరితగతిన ఎక్కువ ఆయకట్టుకు నీరందించే ప్రాజెక్టులకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఆయన పేర్కొన్నారు.

## హత్య కేసులో పూజారికి జీవిత ఖైదు

కోర్టు తీర్పునిచ్చింది. సాక్షాలు తారుమారు చేసినందుకు మరో ఏడేళ్లు అదనపు జైలు శిక్ష విధించింది. అప్సరను నాలుగేళ్ల పాటు ప్రేమ కలాపాలు జరిపాడు సాయి కృష్ణ. ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. అయితే పెళ్లి చేసుకోవాలని అప్సర ఒత్తిడి తీసుకురావడంతో ఆమెను అత్యంత దారుణంగా హత్య చేశాడు. శంషాబాద్‌లో అప్సరను చంపి కారులో తీసుకువచ్చి మ్యాన్‌హోల్‌లో పడేశాడు. సరూర్‌నగర్‌లో అప్సరను హత్య చేసిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. శంషాబాద్ నుంచి అప్సరను కారులో తీసుకెళ్లిన సాయి కృష్ణ అక్కడ ఆమెను చంపేసి తిరిగి సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మ్యాన్‌హోల్‌లో పడేశాడు. ఈ కేసులో సుదీర్ఘంగా విచారణ జరిగింది.

## పాస్టర్ ప్రవీణ్ మృతిపై విచారణకు సీఎం ఆదేశం

మొదటి పేజీ తరువాయి


సంఘాలు పాస్టర్ మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో పూర్తిస్థాయి దర్యాప్తు చేయిస్తామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. అలాగే పాస్టర్ ప్రవీణ్ పగాడల మృతి ఆరోపణలపై హోంమంత్రి వంగలపూడి అనితస్పందించారు. తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి.నరసింహ కిశోర్‌కు ఫోన్ చేసి ఆరా తీశారు. పాస్టర్ మరణంపై సమగ్ర విచారణకు జరపాల్సిందిగా హోంమంత్రి ఆదేశించారు. పాస్టర్ ప్రవీణ్ ప్రమాదం జరిగిన సమీపంలోని సీసీ టీవీ ఫుటేజీలు పరిశీలించాలని ఆదేశాలు జారీ చేశారు. క్రైస్తవసంఘాలు కోరిన మేరకు పోస్టుమార్టం వీడియో రికార్డింగ్ చేసినట్లు ఎస్పీ తెలిపారు.

– రాజమండ్రిలో పాస్టర్లు, క్రైస్తవులు, దళిత సంఘాల ఉద్రిక్తత

మరోవైపు రాజమండ్రి ప్రభుత్వ ఆస్పత్రి వద్ద పాస్టర్లు, క్రైస్తవులు, దళిత సంఘాలు నిరసన కొనసాగుతోంది. రాజమండ్రి సమీపంలో ప్రవీణ్ అనుమానాస్పద మృతిపై విచారణ జరపాలని వారు డిమాండ్ చేస్తున్నారు. పాస్టర్ల ఆందోళనలతో రాజమండ్రి ఆస్పత్రి వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఆసుపత్రి వద్దకు భారీగా దళిత సంఘాలు,పాస్టర్లు, క్రైస్తవులు చేరుకున్నారు. దీంతో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీగా మోహరించారు.

కాగా.. హైదరాబాద్ నుంచి బుల్లెట్‌పై సోమవారం రాత్రి రాజమహేంద్రవరం బయలుదేరిన ప్రవీణ్ మార్గమధ్యలో కొంతమూరు సమీపంలో అనుమానస్పద స్థితిలో మృతి చెందినట్లు తెలుస్తోంది. రాజమహేంద్రవరంలో స్నేహితుడి ఇంటికి వెళ్తున్నానని భార్యకు చెప్పి బుల్లెట్‌పై బయలుదేరినట్లు సమాచారం. ఈ క్రమంలో రోడ్డు పక్కన చనిపోయి ఉండటాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. బుల్లెట్‌తో సహా ప్రవీణ్ రహదారి పై నుంచి కిందకు జారిపోయాడని.. ఈ క్రమంలో బుల్లెట్ ఆయనపై పడటంతో చనిపోయినట్లు పోలీసులు తెలిపారు. కానీ ప్రవీణ్ మృతదేహాన్ని చూసిన వారు మాత్రం అతడిని ఎవరో చంపి పడేశారని.. ప్రవీణ్ ఒంటిపై గాయాలు ఉన్నాయని... రాడ్డుతో కొట్టినట్టు కనిపిస్తోందని చెబుతున్నారు. అయితే ప్రవీణ్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమండ్రి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రవీణ్ మృతి విషయం తెలిసిన వెంటనే క్రైస్తవ సంఘాలు, పాస్టర్లు ఆందోళనకు దిగారు. ప్రవీణ్‌ను ఆయన ప్రత్యర్థులు ఎవరో చంపేశారంటూ నిన్న(మంగళవారం) రాజమండ్రి ప్రభుత్వాస్పత్రి వద్ద నిరసన చేపట్టారు.

## తారెత్తిస్తున్న ఎండలు..




మొదటి పేజీ తరువాయి

కనిష్టంగా నల్లగొండలో 35 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. నిన్న తెలంగాణలోని ఆదిలాబాద్, నిజామాబాద్, భద్రాచలం, ఖమ్మం, మహబూబ్ నగర్, లలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదయ్యాయి.. ఆదిలాబాద్..38.3, భద్రాచలం..38, నిజామాబాద్..37.3, ఖమ్మం..36.6, మహబూబ్ నగర్..35.5, నల్లగొండ..36, రామగుండం..35.6, మెదక్..35.4, హనుమకొండ..35, హైదరాబాద్..33.8 డిగ్రీల పగలు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి..

– ఏపీలో తారెత్తిస్తున్న ఎండలు..

ఏపీలో ఎండలు తారెత్తిస్తున్నాయి.. నేడు 108 మండలాల్లో తీవ్రవాడగాలులు వీచే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. బుధవారం శ్రీకాకుళం జిల్లా -15, విజయనగరం జిల్లా-21, పార్వతీపురంమన్యం జిల్లా-10, అల్లూరి సీతారామరాజు జిల్లా-8, అనకాపల్లి-7, కాకినాడ-7, కోనసీమ-3, తూర్పుగోదావరి-13, ఏలూరు-5, కృష్ణా -2 ఎన్టీఆర్-6, గుంటూరు-3, పల్నాడు-8 మండలాల్లో వడగాల్పులు (108) ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది.. గురువారం 33 మండలాల్లో తీవ్రవడగాల్పులు..206 మండలాల్లో వడగాల్పులు వీచేందుకు అవకాశం ఉందని పేర్కొంది.

కాగా.. మంగళవారం నంద్యాల జిల్లా రుద్రవరంలో 41.6%, ప్రకాశం జిల్లా దరిమడుగులో 41.1%, నెల్లూరు జిల్లా సోమశిలలో 40.9%, అన్నమయ్య జిల్లా పూతనవారిపల్లి, చిత్తూరు జిల్లా పిపల్లి, వైఎస్సార్ జిల్లా అట్లూరులో 40.1%, తిరుపతి జిల్లా రేణిగుంటలో 40% చొప్పున అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.. అలాగే 15 మండలాల్లో వడగాల్పులు వీచాయి. ఎండల తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా బయటకు వచ్చే వారు జాగ్రత్తలు పాటించాలని సూచనలు చేసింది వాతావరణ శాఖ..

## ఉప ఎన్నికలు రావు

యాప్‌లు, ఆన్‌లైన్ గేమ్‌లపై కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని సీఎం తెలిపారు. వీటి నిరోధానికి, నిషేధానికి ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఆన్‌లైన్ బెట్టింగ్, ఆన్‌లైన్ రమ్మీలకు ప్రచారం చేసినా, నిర్వహించినా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు. బీఆర్ఎస్ హయాంలో ఆన్‌లైన్ గేమ్స్ నిషేధానికి చట్టం చేసినప్పటికీ.. అమల్లో తీవ్ర నిర్లక్ష్యం జరిగిందని ఆరోపించారు. గుట్కా వంటి నిషేధిత పదార్థాల సరఫరా పెరిగిందన్నారు. గత చట్టంలో ఇటువంటి కేసులకు రెండేళ్ల వరకే జైలుశిక్ష ఉందని, దానిని సవరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఆన్‌లైన్ రమ్మీ, గేమ్స్‌కు ప్రచారం కల్పించిన వారిని విచారించామని తెలిపారు. అయితే కేవలం ప్రచారం కల్పించిన వారిని విచారించడం వల్ల సమస్య పరిష్కారం కాదని, అందుకే సిట్‌ను ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. ఆన్‌లైన్ బెట్టింగ్, నేరాల్లో ఏ రకమైన భాగస్వామ్యం ఉన్నా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆన్‌లైన్ బెట్టింగ్ అంతర్జాతీయ నేరంగా మారిందని సీఎం రేవంత్ అన్నారు. నేరం జరిగిన తర్వాత సర్కారు స్పందించే తీరే చాలా ముఖ్యమన్నారు. ఎంఎంటీఎస్ రైలు అత్యాచార ఘటన తెలియగానే అప్రమత్తమయ్యామన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవని కొందరు విమర్శలు చేస్తున్నారని తప్పుబట్టారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఓఆర్ఆర్ వద్ద వెటర్నరీ డాక్టర్ ఘటన, నడిరోడ్డుపై న్యాయవాద దంపతుల హత్య, సింగరేణి కాలనీలో చిన్నారిపై హత్యాచారం, జూబ్లీహిల్స్ పబ్‌లో ఓ యువతిపై రేప్ లాంటి ఘటనలు జరిగాయని సీఎం గుర్తు చేశారు. 2020లో అత్యాచారాల్లో దేశంలోనే తెలంగాణ నాలుగో స్థానంలో ఉందన్నారు. జూబ్లీహిల్స్ పబ్ రేప్ ఘటనలో ఓ బీఆర్ఎస్ నేత కొడుకు ఉన్నాడని, అలాగే ఓ మంత్రి కుమారుడి ప్రమేయం కూడా ఉన్నట్లు ప్రచారం జరిగిందని అన్నారు. తమ ప్రభుత్వం నేరగాళ్లపై కఠినంగా, బా?ధితులపై సానుభూతితో ఉంటుందని సీఎం చెప్పారు. రాష్ట్రంలో వ్యసనాలకు తావు లేదని, జూదం, గంజాయి, కోడి పందేలు ఇక్కడ ఇప్పుడు నడవవని స్పష్టం చేశారు. ఇక ఎమ్మెల్యేలు పార్టీ మార్పునకు సంబంధించి గతంలోని విధానాలే ఇప్పుడూ ఉన్నాయని, అదే సంప్రదాయాన్ని తామూ అనుసరిస్తామని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం విపక్ష నేతలను చేర్చుకుని మంత్రి పదవులు కూడా ఇచ్చిందని, తాము అలా చేయలేదని అన్నారు. ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ సభ్యుడు హరీశ్‌రావు కల్పించుకుని, 'కేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తారా..' అని అన్నారు. దీంతో.. కేసీఆర్ అడుగు జాడల్లో నడిస్తే తాము మడుగులో పడతామని సీఎం వ్యాఖ్యానించారు. ఉప ఎన్నికలు వస్తున్నట్లు, తానే అభ్యర్థినంటూ ఒకాయన ప్రచారం చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. గతంలో మంచి దుస్తులు వేసుకుంటే ఆయన ఉద్యోగం ఊడుతుందని చెప్పానని, తాను చెప్పినట్లుగానే ఆయన మంత్రి పదవి పోయిందని అన్నారు. తమ దృష్టి ఉప ఎన్నికలపై లేదని, ఉపాధి, ఉద్యోగాలు, శాంతిభద్రతలు, అభివృద్ధిపైనే ఉందని చెప్పారు.

## వీధి దీపాల నిర్వహణకు యాప్

మొదటి పేజీ తరువాయి

యాప్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్టు కమిషనర్ ఇలంబరిది తెలిపారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో టీజీ ఆన్‌లైన్ ఏజెన్సీ ద్వారా వీధి దీపాల నిర్వహణ వ్యవస్థపై అధికారులు, సిబ్బందికి మంగళవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలు, మీటర్లు, సెంట్రలైజ్డ్ కంట్రోల్ అండ్ మానిటరింగ్ సిస్టమ్(సీసీఎంఎస్) ప్యానల్స్ వంటి వివరాలు యాప్‌లో నమోదు చేస్తామని ఇలంబరిది తెలిపారు. ఒక్కో విద్యుత్ స్తంభానికి ప్రత్యేక గుర్తింపు నంబర్ ఇచ్చి తరచూ సమస్య తలెత్తితే అందుకు కారణం గుర్తించి పరిష్కరించే ప్రయత్నం చేయవచ్చని చెప్పారు. ఫిర్యాదు వచ్చినప్పుడు యాప్ ద్వారా సమస్య ఎక్కడుందన్నది సులువుగా సిబ్బంది గుర్తించవచ్చన్నారు. వీధి దీపాల ఆడిట్, డేటా ఎంట్రీ, మరమ్మతు తదితర విషయాలను యాప్‌లో ఎలా అప్‌లోడ్ చేయాలన్న దానిపై ఏజెన్సీ ప్రతినిధులు డెమో చూపించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ శివకుమార్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.




## మాజీ మంత్రి కొడాలి నానికి అస్వస్థత

అందిస్తున్నారు. ఇప్పటికే వైద్యులు కొన్ని పరీక్షలు పూర్తి చేశారు. బుధవారం మధ్యాహ్నం తర్వాత కొడాలి నాని ఆరోగ్య పరిస్థితికి సంబంధించి డాక్లర్లు హెల్త్ బులిటెన్ విడుదల చేసే అవకాశముంది. గత రెండు రోజులుగా ఆయన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. మరోవైపు కిడ్నీ సమస్య ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం కొడాలి నానికి వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతోంది. కొడాలి నాని అస్వస్థతకు గురయ్యారనే వార్త తెలియగానే వైసీపీ నేతలు ఆయనను పరామర్శించేందుకు, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పేందుకు ఒక్కొక్కరుగా ఏఐజీ ఆసుపత్రికి వస్తున్నారు. ఇక గుడివాడ నియోజవర్గ పరిధిలో నాని అభిమానులు, అనుచరులు ఆయన ఆరోగ్యంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కాగా రాష్ట్రంలో వైసీపీ అధికారం కోల్పోవడంతో కొన్నాళ్లుగా కొడాలి నాని పొలిటికల్‌గా యాక్టివ్‌గా లేరు. పార్టీ కార్యక్రమాలకు ముందుడే ఆయన.. సరిగా కనిపించడంలేదు. ఇక సోషల్ మీడియాలో ఆయన అనారోగ్య కారణలతో రాజకీయాలకు దూరంగా ఉంటున్నారంటూ వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఆయనకు హార్ట్‌ఎటాక్ రావడం అటు పార్టీ శ్రేణుల్లో.. ఇటు కుటుంబ సభ్యుల్లోనూ ఆందోళన నెలకొంది.

# బెల్లం కుంటలోకి సాగు నీళ్లు రాకుండా కాలువను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

తొలి అడుగు, చిన్న కోదూరు, మార్చి 26 : చిన్నకోదూరు మండల కేంద్రంలో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రంగనాయక సాగరు ప్రారంభమైన నాటి నుండి బెల్లంకుంట రైతులను సాగునీళ్ల కోసం అనేక తండాలు పడ్డామని సంవత్సరం నీళ్లు వచ్చి మా పంటలు పండుతాయి అనుకుంటే గత రాత్రి దుండగులు కావాలని మా కాలువను మూసివేయడం పాసవిక చర్య అని వారి పైన చర్యలు తీసుకోవాలని బెల్లంకుంట రైతులుగా కోరుతున్నాం. ఈ సందర్భంగా రైతు రాజిరెడ్డి మాట్లాడుతూ రంగనాయక సాగర్ ప్రారంభమై ఐదు సంవత్సరాలు గడుస్తుందని సాగునీటి కోసము అనేక ఇబ్బందులు పడ్డామని.చెరువు కింద దాదాపుగా 200 మంది రైతులను ఉంటామని సాగుకు నీరు లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడ్డామని మా బాధను స్థానిక మాజీ మంత్రి ,ఎమ్మెల్యే హరీష్ రావు కి విన్నవించుకోగా స్వయంకృషితో ఇరిగేషన్ అధికారుల ద్వారా కాలువ తీయించి అందులో పైపులు వేసి పక్షం రోజుల క్రితం సాగునీరు వదలగా గత రాత్రి కావాలని. కొంతమంది ఆ యొక్క కాలువ పైపులను బండరాళ్లతో మూసివేసి వృధా కాకుండా నీరును ఆపుకునే సంచులను ధ్వంసం చేసినారు ఇట్టి విషయంపై సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి బెల్లం కుంట నిండే విధంగా సాగునీరు వదిలి. కాలువను ధ్వంసం చేసిన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజేశం, జంగిటి ఆనందం ఏదుల ,అశోక్ రెడ్డి ,ఏదుల శ్రీనివాస్ రెడ్డి ,కుందేళ్ళ దశరథం జంగిటి శ్రీనివాస్ గోపాల్ ,గోపయ్య శేఖర్ ఇట్టబోయిన బాల పోచయ్య, ఇట్టబోయిన కనకయ్య ,ఉపరబోయిన శంకర్, రాజు, వికాస్ జంగిటి శ్రీశైలం, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్, హరీష్ రావులను విమర్శించే అర్హత కాంగ్రెస్ నాయకులకు లేదు :

– గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్.



తొలిఅడుగు, గజ్వేల్, మార్చి 26 : గత కాంగ్రెస్ పాలనలో మొదలుకొని ఈ 15 నెలల కాలంలో గజ్వేల్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, కెసిఆర్ పదేళ్ళ కాలంలో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధంగా ఉన్నామని దమ్ముంటే కాంగ్రెస్ నాయకులు చర్చకు రావాలని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్

మాదాసు శ్రీనివాస్ సవాల్ విసిరారు. దశాబ్దాల కాలం పాటు గజ్వేల్ ను పాలించిన కాంగ్రెస్ పార్టీ ఈ నియోజకవర్గ అభివృద్ధికి చేసింది శూన్యం అని అన్నారు. కెసిఆర్ పదేళ్ళ పాలనలో వేలాది కోట్ల రూపాయలు వెచ్చించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గజ్వేల్ నియోజకవర్గ ప్రజలకు కావాల్సిన బతుకుదెరువు మార్గాల్ని కూడా కెసిఆర్ కల్పించారన్నారు. ఒకనాడు కరువుకు అలవాలమైన గజ్వేల్ నేడు అన్నపూర్ణగా మారిందంటే దానికి కారణం కెసిఆర్ దూర దృష్టి మాత్రమే అని అన్నారు. కెసిఆర్ పాలనలో మొదటి 5 సంవత్సరాల అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కూడా సాక్షే అని గతంలో అనేక సందర్భాల్లో కెసిఆర్ అభివృద్ధిని పొగిడిన సందర్భాలను నర్సారెడ్డి మరిచిపోయి మాట్లాడడం సరైంది కాదన్నారు. నర్సారెడ్డి ఎమ్మెల్యే గా ఉండి గతంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రులుగా ఉండి కూడా చేయలేని అనేక సమస్యలకు కెసిఆర్ పరిష్కారం చూపారని, అవి ప్రజల అనుభవంలో ఉన్నాయని అన్నారు. పదే పదే మిగిలిపోయిన పనుల గురించి కెసిఆర్ మీద హరీష్ రావు మీద మాట్లాడుతున్న మీరు ఈ పదిహేను నెలల కాలంలో వాటిని ప్రారంభించేందుకు ఎందుకు కృషి చేయడం లేదో చెప్పాలని అన్నారు.కేవలం ప్రజల్లో క్రెడిట్ గేమ్ కోసం కెసిఆర్ ను విమర్శిస్తే సరిపోదని, కెసిఆర్ చేసిన దాంట్లో కనీసం పదోవంతు పనులను సాధించడానికి పనిచేయాలని హితవు పలికారు.మీ పార్టీలోని గ్రూపుల కొట్లాటలో ఆధిపత్యం ప్రదర్శించేందుకు పోటీపడుతున్న మీరు అభివృద్ధి పనుల సాధనలో పోటీ పడితే ప్రజలు హర్షిస్తారని అన్నారు.బస్టాండ్, డబుల్ బెడ్రూం, నిర్వాసితుల సమస్యల మీద పదే పదే మాట్లాడే మీరు ఆ సమస్యల పరిష్కారానికి మీరు చేసిన ప్రయత్నం ఏముందని ప్రశ్నించారు.కెసిఆర్ మీద రాజకీయ విమర్శ కోసం పాదయాత్ర నిర్వహించిన మీరు నడిచిన కిలోమీటర్ దూరానికి ఒక కోటి రూపాయల నిధులు తీసుకొచ్చినా ప్రజలు సంతోషించేవారని కానీ ఈ ప్రభుత్వంలో కెసిఆర్ మంజూరు చేసిన పనులనే రద్దు చేశారని దానిపై కాంగ్రెస్ నాయకులు మాట్లాడితే బాగుండేదాని అన్నారు. గత పదకొండు సంవత్సరాల నుండి హరీష్ రావు అధికారంలో ఉన్నా లేకున్నా ఈ నియోజకవర్గ ప్రజలకు అలుపెరగకుండా సేవ చేస్తున్నారని, కరోనా కష్టకాలంలో కూడా గజ్వేల్ కు వచ్చి ప్రజలకు ధైర్యం చెప్పి అండగా ఉన్నది హరీష్ రావు అనే విషయం గజ్వేల్ ప్రజలందరికి తెలుసన్నారు. తెలంగాణ పోరాటంలోనైనా అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కోసం పనిచేసే నాయకుడు హరీష్ రావు అని అయనను విమర్శించడం సరికాదని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు కెసిఆర్, హరీష్ రావు మీద పొద్దుపోవడం మాని ప్రజల కోసం పని చేస్తే బాగుంటుందని లేనిపక్షంలో ప్రజా క్షేత్రంలో మీకు గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ కొమురయ్య, వైస్ ప్రెసిడెంట్ మధుసూదన్ రెడ్డి, నాయకులు భాస్కర్, రామస్వామి యాదవ్, సోషల్ మీడియా కన్వీనర్ శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు


- విద్యార్థి దిశ చాలా కీలకం
- సమయాన్ని వృధా చేయవద్దు చాలా విలువైంది సమయం
- తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని విద్యార్థినీ విద్యార్థులు గుర్తుంచుకొని ఇష్టపడి చదువుకొని ఉన్నతంగా ఎదగాలి




తొలిఅడుగు, గజ్వేల్, మార్చి 26 : మనిషి మనుగడకు చదువు, సంస్కారము, క్రమశిక్షణ, పెద్దలను గురువులను గౌరవించడం చాలా ముఖ్యమని గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా అన్నారు. సురభి దయాకర్ ఫార్మా కాలేజ్ ప్రజ్ఞాపూర్ విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది,మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత.చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి మరియు చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు బానిసలు కావద్దని సూచించారు. విద్యార్థి దిశ చాలా కీలకం ఈ సమయం పోతే మళ్ళీ తిరిగి రాదు సమయం విలువ తెలుసుకొని జీవితంలో ముందడుగు వేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో సమయం వృధా చేయవద్దు, డ్రగ్స్ కిట్స్ గురించి తెలియపరచి ఎవరైనా గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు తీసుకుంటే వారి రక్తంలో యూరిన్లో ఐదు నుంచి ఏడు రోజులు దాని ప్రభావం ఉంటుందని ఈ డ్రగ్ కిట్స్ ద్వారా పరీక్షించి నిర్ధారణ చేసిన తర్వాత కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇతర చెడు అలవాట్లకు బానిస కాకుండా ఒక గోల్ ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు సేవించమని సేవించే వారి సమాచారం పోలీసులకు తెలుద్దామని ప్రతిజ్ఞ చేయించారు. మహిళలను పిల్లలను ఎవరైనా ఇబ్బందులకు గురిచేసిన అవహేళన చేసిన కళాశాల ఆవరణంలో షీటీమ్ ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఒక చీటీని అందులో రాసి వేయాలని విద్యార్థినిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపల్ వెంకటరమణ, గజ్వేల్ షీటీమ్ బృందం శ్రీరాములు ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుల్ లావణ్య, కానిస్టేబుల్ మహేష్ మరియు పోలీస్ సిబ్బంది.

# గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ గా భాద్యతలు స్వీకరించిన మల్లారెడ్డి

తొలిఅడుగు, గజ్వేల్, మార్చి 26 : ఎన్నికలు ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని నిరూపించుకున్నామని గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి అన్నారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఆత్మ డివిజన్ కమిటీ బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ఉచిత విద్యుత్తు పెట్టుబడి రాయితీ రైతు రుణమాఫీ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అంతేకాకుండా రైతులకు గిట్టుబాటు ధర తో పాటు సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని ఆయన అన్నారు ఆత్మ కమిటీ పాలకవర్గ%శ్% నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖకి పొన్నం ప్రభాకర్ శ్రీధర్ బాబులతోపాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సారెడ్డి టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ లకు అయినా కృతజ్ఞతలు తెలిపారు చైర్మన్ తో పాటు 24 మంది డైరెక్టర్లు బాధ్యతలను స్వీకరించారు.



# వికలాంగులను విస్మరించడం మంచిది కాదు

తొలిఅడుగు, జనగామ, మార్చి 26 :రాష్ట్రంలో వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు బడ్జెట్లో పైసా నిధులు కూడా కేటాయించని కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనా తీరును నిరసిస్తూ మునుగోడు మండలం కొరటికల్లులో కొబ్బరి పీసు తింటూ భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ బృందం వినూత్న నిరసన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే బడ్జెట్ ను సవరించి వికలాంగుల సంక్షేమానికి 3000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు ముందుకు రాకుండా వికలాంగుల సమాజాన్ని చిన్నచూపు చూస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ తీరు దురదృష్టకరమని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు బుధవారం మునుగోడు మండలం కొరటికల్లులో బడ్జెట్లో వికలాంగుల సంక్షేమానికి పైసా కూడా నిధులు కూడా కేటాయించకుండా వికలాంగుల సమాజంపై వివక్ష ప్రదర్శించిన కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనా తీరును నిరసిస్తూ సంఘం నేతలతో కలిసి కొబ్బరి పీసు తింటూ వినూత్న నిరసన తెలిపిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 30 లక్షల మంది వికలాంగులు అనేక సమస్యలతో అల్లాడిపోతు దుర్భర జీవితాలు గడుపుతుంటే రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అట్టడుగున ఉన్న వికలాంగుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయకుండా ప్రజా పాలన పేరుతో సంబరాలు చేసుకుంటూ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్న తీరు దురదృష్టకరమని అసెంబ్లీ ఎన్నికల సమయంలో అధికారంలోకి వస్తే అదే నెల నుంచి వికలాంగుల పెన్షన్ 6000 కు పెంచుతామని రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టానికి సమర్థవంతంగా అమలు చేస్తామని వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి వేరుచేసి ప్రత్యేక శాఖగా కొనసాగించడంతోపాటు రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసి రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేసి వికలాంగుల సంక్షేమానికి పాటుపడతామని కాంగ్రెస్ పార్టీ అభయాస్త్రం ఎన్నికల మేనిఫెస్టోలో హామీల వర్షం కురిపించి వికలాంగుల సమాజం యొక్క ఓట్లను కొల్లగొట్టి వికలాంగుల ఓట్లతో ముఖ్యమంత్రిగా గద్దెనెక్కిన నాటి పిసిసి అధ్యక్షుడు నేటి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగుల సమాజం యొక్క సమస్యల పరిష్కరించేందుకు కృషి చేయకుండా వికలాంగుల సమాజంపై అడుగడుగున వివక్ష ప్రదర్శిస్తు బడ్జెట్లో వికలాంగుల సమాజానికి పైసా నిధులు కేటాయించని తీరు తమ వికలాంగుల సమాజాన్ని ఎంతో ఆవేదనకు గురిచేసిందని ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ప్రభుత్వం ఇచ్చిన పింఛన్లనే నేటికీ ఇస్తూ పెన్షన్ల పెంపునకు కృషి చేయకపోవడంతో వికలాంగుల సమాజం చాలీచాలని పింఛన్లతో జీవనం గడపలేక రాష్ట్రంలో కొబ్బరి పీసులు తినే పరిస్థితి దాపురించిందని ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలో వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించి రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చేందుకు వెంటనే ముందుకు రావాలని ముఖ్యంగా రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో రాజస్థాన్ చతిస్గడ్ తమిళనాడు రాష్ట్రాల తరహాలోని తెలంగాణ వికలాంగులకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని లేకుంటే భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు వేలాదిమంది వికలాంగులతో అసెంబ్లీని



ముట్టడిస్తామని వెల్లడించారు సంఘం మునుగోడు మండల అధ్యక్షులు తలారి సహదేవుడు అధ్యక్షతన నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు సంఘం రాష్ట్ర మహిళా నాయకురాలు గుడిపల్లి సుమతి సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు చిన్నపాక మత్స్యగిరి సంగం మునుగోడు మండల ఉపాధ్యక్షులు ఓంటేపాక ముత్తయ్య సంఘం చింతపల్లి మండలం అధ్యక్షులు నర్రావుల నరేందర్ సంఘం చండూరు మండలం అధ్యక్షులు ఆకారపు వెంకన్న సంఘం జిల్లా మహిళా నాయకురాలు గుండెబోయిన అలివేలు సంఘం చండూరు మండలం మహిళా అధ్యక్షురాలు కారింగ్ రేణుక చండూరు మండల ఉపాధ్యక్షులు పల్లె గోని రవి సంగం మున సంఘం ఉపాధ్యక్షులు ఒంటెపాక ముత్తయ్య సంగం చండూరు మండలం యూత్ అధ్యక్షులు బొమ్మర గోని శ్రీకాంత్ సంఘం కొరటికల్ గ్రామ శాఖ నూతన అధ్యక్షులు రొమ్ముల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అండర్పాస్ బ్రిడ్జి కోసం పోరాటాన్ని ఉధృతం చేస్తాం

**– మోకు కనక రెడ్డి సిపిఎం జనగాం జిల్లా కార్యదర్శి**




తొలిఅడుగు, జనగామ, మార్చి 26 : జనగామ పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ వద్ద నిర్మాణం జరుగుతున్న బైపాస్ రోడ్ లో అండర్పాస్ బ్రిడ్జి నిర్మించి ప్రజలు నాదుకోవాలని సిపిఎం ఆధ్వర్యంలో గత 62 రోజులుగా రిలే నిరాహార దీక్షలు జరుగుతున్న కేంద్ర ప్రభుత్వ అధికారులు స్పందించకపోవడం సరైనది కాదన్నారు. బుధవారం జనగామ సిపిఎం కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి అధ్యక్ష వహించగా సిపిఎం జనగాం జిల్లా కార్యదర్శి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ... అభివృద్ధి పేరుతో రోడ్డు మూసివేసి సుమారు 10,000 మందికి ఉపయోగపడే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడం సరైన కాదన్నారు ఇప్పటికే అధికారుల దృష్టికి ఈ విషయం తీసుకపోవడంతో పాటు అన్ని రాజకీయ పార్టీల సహకారం కూడా కోరడం జరిగిందన్నారు అదే సందర్భంగా భువనగిరి నియోజకవర్గ పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి గారికి కూడా వినతిపత్రం ఇచ్చి బైపాస్ రోడ్డు నిర్మాణం జరిగే విధంగా కృషి చేయాలని కోరడం జరిగింది అయినప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం నుంచి స్పందన లేకపోవడం వలన మూడో విడత మొదటి రెండు ఇందిరమ్మ కాలనీలకు ఎస్ రెడ్డి నగర్ మూడో విడత ఇందిరమ్మ కాలనీ ఎల్లముల సిద్ధంకి చౌదరి పెల్లి పెద్ద రామ చర్ల పోసన్నపేట శ్రీనివాసపురం గుండ్లగూడెం వెళ్లే గ్రామాల ప్రజలకు ఇబ్బందులు జరుగుతాయని చెప్పిన అధికారులు పట్టించుకోకుండా ఉండడం సరి అయింది కాదన్నారు ఈరోజు నుండి దశలవారీగా అన్ని వర్గాల ప్రజల సహకారంతో పోరాటాన్ని ఉధృతం చేయడంతో పాటు బైపాస్ రోడ్డు పనుల నిర్మాణం జరగకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈర్రి అహలియా సింగారపు రమేష్ జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ జిల్లా కమిటీ సభ్యులు భూక్య చందు నాయక్ పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం బాల్య వెంకట మల్లయ్య బూడిద ప్రశాంత్ పల్లెర్ల లలిత మంగ బీరయ్య నాయకులు ధర్మభిక్షం మల్లేష్ ఆనందం జయ ఎల్లయ్య బిక్షపతి సంపత్ హరీష్ సుధాకర్ రాజు బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అంబులెన్స్ కు పూజా కార్యక్రమం నిర్వహించిన బీజేపీ నాయకులు




తొలిఅడుగు, గజ్వేల్, మార్చి 26 : భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణ కేంద్రంలో గల ప్రభుత్వ దావఖానాలో అంబులెన్స్ కు బీజేపీ నాయకులు పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు మాదారి జశ్వంత్ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ నాయకులు బండారు మహేష్ మాట్లాడుతూ...మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు జన్మదినం సందర్భంగా పార్లమెంట్ పరిధిలో ఉన్నటువంటి ప్రతి నియోజకవర్గానికి ఇచ్చిన మాట ప్రకారం అంబులెన్స్ ను మంజూరు చేయడం జరిగిందన్నారు. దాంట్లో భాగంగా గజ్వేల్ నియోజకవర్గానికి ఇచ్చినటువంటి అంబులెన్స్ కు ఈరోజు భారతియ జనతా పార్టీ నాయకులతో ఆసుపత్రి సిబ్బందితో కలిసి పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు అంబులెన్స్ నియోజకవర్గం లో ఉన్నటువంటి ప్రతి పేద కుటుంబానికి ఉచితంగా 24 గంటల పాటు అందుబాటులో ఉంటుందన్నారు ప్రజా సేవే లక్ష్యంగా మానవసేవే మాధవ సేవ అనే లక్ష్యంగా ఓట్లు వేసి మంచి మెజారిటీతో గెలిపించిన మెదక్ పార్లమెంటు ప్రజలందరికీ నాణ్యమైనటువంటి వైద్యం నాణ్యమైనటువంటి విద్య అందించడమే రఘునందన్ రావు భారతీయ జనతా పార్టీ లక్ష్యమన్నారు. పేదల కోసం పనిచేసేటువంటి ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమని పేదల గురించి ఆలోచించేటువంటి వ్యక్తి పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు అని గుర్తు చేశారు. కొంతమంది బిజెపి ఏం చేసిందని రఘునందన్ రావు ఏం చేశారని పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని అన్నారు ప్రతీ గ్రామంలో ప్రతీ పనిలో కేంద్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం నిధులతోటే పనులు జరుగుతున్నాయన్నారు. గతంలో ఉన్నటువంటి పార్లమెంటు సభ్యుడు నియోజకవర్గం పబ్బు కావాలని బార్లు కావాలని అడిగారన్నారు. కానీ రఘుదనందన్ రావు పేద ప్రజలకు అవసరమైనటువంటి నాణ్యమైనటువంటి వైద్యం అందించాలనే లక్ష్యంతో అంబులెన్సులు పంపిణీ చేశారని గుర్తు చేశారు. ఎంపీ రఘునందన్ రావు గురించి మాట్లాడే ముందు టిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ నేతలు ఒళ్ళు దగ్గర పెట్టుకోవాలని హెచ్చరించారు. అనంతరం బిజెపి నాయకులతో కలిసి రఘునందన్ రావుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు ఏళ్ళు రామ్ రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ అన్నపూర్ణ, వారి సిబ్బంది బిజెపి సీనియర్ నాయకులు ఉప్పల మధుసూదన్, కోదండడం శ్రీనివాస్ రెడ్డి, ఐలా మహేందర్, పంజాలా వెంకటేష్ గౌడ్, బారు అరవింద్, మరికంటి ఏగొండ, కొన్నె రాజశేఖర్ రెడ్డి, నరసింహ చారి, రమేష్ మహిళా మోర్చా నాయకులు సుమతి, మమత, స్వరాజ్యలక్ష్మి సరిత, యువమోర్చా నాయకులు కర్ణాకర్ శరత్ రిక్కీ గౌడ్ రాఖి రాజు మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు ఏర్పాటు..... జీవన్ గ్రీన్ హెూప్ సొసైటి - జనగామలి

తొలిఅడుగుణ జనగామ, మార్చి 26 : వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు అనీ జీవన్ గ్రీన్ హెూప్ సొసైటి వ్యవస్థాపకులు దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్ అన్నారు. జనగామ పట్టణంలోని పోలీస్ స్టేషన్ నెహ్రూ పార్క్ దగ్గర రెండు చలివేంద్రాలు జీవన్ గ్రీన్ హెూప్ సొసైటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ముఖ్య అతిథిగా జనగామ సి ఐ దామోదర్ రెడ్డి చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనగామ ఎస్ ఐ , సిబ్బంది,గ్రీన్ హెూప్ సొసైటి సభ్యులు పానుగంటి ప్రవీణ్,రాజు కుమార్,గన్ను కార్తీక్, తుంగ కౌశిక్, యమంకీ విజయ్,ఎం డి యాకూబ్ పాషా,తదితరులు పాల్గొన్నారు.






# సంపాదకీయం

ఎక్స్‌కిరణాల ఆవిష్కర్త రాంట్జెన్

19 వ శతాబ్దం సంచలనాత్మక శాస్త్రీయ ఆవిష్కరణలకు స్వర్ణ యుగం. అలాంటి యుగంలో భౌతిక శాస్త్ర ప్రొఫెసర్ విల్హెల్మ్ కాన్రాడ్ రాంట్జెన్ ఒక వింతను కనుగొన్నాడు, దానిని చాలా మంది నమ్మలేదు. రాంట్జెన్ యొక్క ఆవిష్కరణ వార్తలు జనవరి 1896 ప్రారంభం నుండి ప్రపంచ వ్యాప్తంగా వ్యాపించాయి. శాస్త్రవేత్తలు సైతం నివేదికలను ప్రాక్టికల్ జోకర్ ఉపాయం అని కొట్టి పారేశారు. రోగ నిర్ధారణకు కొత్త ఒరవడిని సృష్టించి, ప్రపంచంలో వైద్య రంగంలో రోగ నిర్ధారణకు (రేడియోగ్రఫీ), రోగ నిర్మూలనకు (రేడియో థెరఫీ) కొరకు ఉపయోగించే ఎక్స్ కిరణాలను కనుగొన్న ప్రఖ్యాత శాస్త్రవేత్త విల్హెల్మ్ కన్రాడ్ రాంట్జెన్. ఆయన కనుగొన్న ఎక్స్‌కిరణాలు వైద్యరంగం లోనె కాక భద్రతా రంగంలో ఉపయోగ పడుతున్నాయి. విల్హెల్మ్ కన్రాడ్ రాంట్జెన్ (మార్చి 27,1845 – 1923 ఫిబ్రవరి 10) జర్మన్ దేశ భౌతిక శాస్త్ర శాస్త్రవేత్త. 1895 నవంబరు 8 న విద్యుదయస్కాంత తరంగాలలో వివిధ తరంగ దైర్ఘ్యలుల అవధులలో గల ఎక్స్- కిరణాలను కనుగొన్నాడు. ఈ పరిశోధన వల్ల 1991 లో భౌతిక శాస్త్రంలో మొదటి సారి నోబెల్ బహుమతి పొందాడు. ఆయన చేసిన కృషికి గాను ఆవర్తన పట్టిక లో 111 పరమాణు సంఖ్య గల మూలకానికి రాంట్ జీనియమ్ అనిపేరు పెట్టి గౌరవించారు. రాంట్జన్ 1845 మార్చి 27 న జర్మనీలోని లెన్నెస్ లో జన్మించాడు. ఈయన తండ్రి ఒక రైతు. తల్లి ఒక డచ్ మహిళ. హాలెండ్ లో విద్యాభ్యాసం జరిగింది. 1865 లో యుట్రెచ్ యూనివర్సిటీలో చేరుటకు ప్రయత్నాలు ప్రారంభించాడు. కాని జూరిచ్ లో గల ఫెడెరల్ పాలిటెక్నిక్ సంస్థ లో చేరి పరీక్షలను ఉత్తీర్ణుడయ్యాడు. అక్కడ మెకానికల్ ఇంజనీరుగా చేరాడు. 1869 లో తత్వ శాస్త్రములో జూరిచ్ విశ్వ విద్యాలయం నుండి పి.హెచ్.డి పట్టాను పొందాడు. ఆ విశ్వ విద్యాలయంలో ప్రముఖ ప్రొపెసర్ అయిన ఆగస్టు కుండ్త్ కు ప్రియమైన శిష్యుడయ్యాడు. 1874లో స్టాన్‌ఫర్డు విశ్వవిద్యాలయంలో అద్యాపకునిగా నియమించ బడ్డాడు. 1875 లో హొూహెనీం విశ్వ విద్యాలయంలో ప్రొఫెసర్ గా, తర్వాత 1876 లో స్టాన్ ఫర్డు విశ్వ విద్యాలయంలో మరల అద్యాపకునిగా, 1888 లో గీసన్ విశ్వ విద్యాలయంలో భౌతిక శాస్త్ర ఆచార్యునిగా, తర్వాత వుర్జ్ బర్గ్ విశ్వ విద్యాలయంలో భౌతిక శాస్త్ర విభాగంలో విధులు నిర్వర్తించాడు. 1900 లో ప్రభుత్వ అభ్యర్థనపై మంచ్ యూనివర్సిటీలో చేరాడు. ఆయన కుటుంబం యు.ఎస్.ఎకు వలస వెళ్ళాలని నిర్ణయించు కున్నారు. న్యూయార్క్ లో కొలంబియా యూనివర్సిటీ వారు అవకాశం యిచ్చినప్పటికీ మొదటి ప్రపంచ యుద్ధం కారణంగా తన శేష జీవితాన్ని మునిచ్ నందే గడిపాడు. 1895 వరకు ఉత్సర్గనాళ ప్రయోగాలలో హెర్ట్జ్, జాన్ హిటార్ఫ్, విలియం క్రూక్స్, టెస్లా,లీనార్డ్ లతో పని చేశాడు.ఎక్స్ కిరణాలను రాయింట్ జన్ కిరణాలని అంటారు. కాని రాంట్జెన్ స్వయంగా వాటిని ఎక్స్ కిరణాలని పిలిచాడు. ఈ కిరణాలను కనుగొని లోకానికి పరోపకారం చేసినందుకు కృతజ్ఞతగా ఆయనకు 1901 లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి లభ్యమయింది. ఈ ఎక్స్ రే వెనుక ఎంతో ఆసక్తి కరమైన కథ ఉంది. రాయింట్ జన్ కేథోడ్ రే ట్యూబ్ (శూన్య గాజు నాళం)తో పరిశోధనలు చేసేవాడు. గది అంతా చీకటిగా ఉన్నప్పుడు యీ ట్యూబ్ గుండా కాంతి కిరణాలను పంపడం జరిగింది. పైగా ట్యూబ్ చుట్టూ నల్లని కాగితాన్ని కాంతి కిరణాలు ఏ కొంచెం కూడా వెలువడ కుండా కప్పి ఉంచాడు. ఇలా చేసినప్పటికి కాథోడ్ ట్యూబ్ కు సమీపంలో ఉన్న బేరియం ప్లాటినో సైనైడ్ స్ఫటికం వింత మెరుపులతో ప్రకాశించ సాగింది. నల్లటి కాగితాన్ని కప్పి ఉంచినప్పటికీ కాథోడ్ ట్యూబ్ నుంచి ఏవో అజ్ఞాత కిరణాలు వెలువడి బేరియం ప్లాటినో సైనైడ్ స్ఫటికం మీద పడి అది మెరిసేటట్లు చేసిందని ఆయన ఊహించ గలిగాడు. ఈ కిరణాలను కాగితం గుండా, చెక్క గుండా, లోహపు పలకల గుండా ప్రయాణం చేయగలవని యీయన కనుగొన్నాడు. ఈ కిరణాలు కూడా ఓ రకమైన కాంతి కిరణాలే అని అయితే వీటి తరంగ దైర్ఘ్యం చాలా తక్కువ కావటం వల్ల మనుషుల కళ్ళకు కనిపించవని రాయింట్జన్ వెల్లడించాడు. మామూలు కాంతి కిరణాలే ఫోటోగ్రాఫిక్ ప్లేట్ల మీద ప్రభావం చూపుతూ ఉండగా, యీ కిరణాలు మాత్రం చూపకుండా ఉంటాయా అనే ఆలోచన రాయింట్ జెన్ కి రావటం – శాస్త్ర ప్రపంలో ఒక సరికొత్త అధ్యాయానికే కారణ భూతమైనది.ప్రయోగం చేయటం కోసం రాంట్జెన్ ఫోటో గ్రాఫిక్ ప్లేటు మీద తన భార్య చేతిని ఉంచి యీ కిరణాలను ప్రసారం చేసి ఫోటోను డెవలప్ చేసి చూసి ఆశ్చర్య పోయాడు. చేతి ఎముకలు ఉంగరంతో సహా ఆ ఫోటో లో వచ్చింది. చుట్టూ మాంసం ఉన్నట్లు మసక మసకగా ఉంది. అంటే సజీవంగా ఉన్న మనిషి కంకాళాన్ని ఈ కిరణాల ద్వారా ఫోటో తీయవచ్చని స్పష్టంగా తేలింది. దురదృష్టవశాత్తు రాంట్జెన్, ఆయనతో కలిసి పనిచేసిన మరో ఇద్దరు పరిశోధకులు యీ ఎక్స్ కిరణాల తాకిడికే క్రమ క్రమంగా మరణించాడు. ఈ ఎక్స్-కిరణాల వల్ల ఎంతో ప్రయోజనం కలుగుతున్నప్పటికీ వాటిని మితిమీరి వాడితే మాత్రం ప్రమాదం తప్పదని,యీ కారణంగానే ఎక్స్-కిరణాలను నిరంతరం గురి కాబట్టే రాంట్జెన్ ఆ కిరణాల ప్రభావంగానే చని పోయాడని రుజువైంది. రేడియో ధార్మికత నుండి రక్షించు కొనుటకు సీసపు కవచాలు వాడే కొద్దిమంది మార్గ నిర్దేశకులో ఆయన ఒకరు. ఆయన చేసిన ఆవిష్కరణలకు పేటెంట్ హక్కులు కూడా తీసుకోలేదు. నోబెల్ బహుమతిగా వచ్చిన ధనమును వర్జ్ బర్గ్ విశ్వ విధ్యాలయమునకు విరాళంగా యిచ్చాడు. మొదటి ప్రపంచ యుద్ధం వల్ల యేర్పడే ద్రవ్యోల్బణం వల్ల రాంట్జెన్ చాలా పేదరికంలో మగ్గాడు. తన శేష జీవితాన్ని మునిచ్కి సమీపంలో గల విల్ హెల్మ్ లో గల యింటిలో గడిపాడు. ఆయన కోరిక ప్రకారం ఆయన వ్యక్తిగత, శాస్త్రమునకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలు ఆయన మరణం తర్వాత నాశనం చేయటం జరిగింది. 1901 లో రాంట్జెన్‌కు మొదటి భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి వచ్చింది. ఈ బహుమతి ఆయన ఎక్స్ కిరణాలు కనుగొని విశేష సేవలందించినందుకు గాను యివ్వ బడింది. కాని రాంట్ జెన్ ఆ బహుమతికి వచ్చిన ఆర్థిక ప్రతిఫలాన్ని తన విశ్వ విద్యాలయమునకు దానమిచ్చాడు. పియరీ క్యూరీ వలే రాంట్జెన్ తన పరిశోధనకు పేటెంట్ హక్కులను తిరస్కరించాడు. మానవాళికి తన పరిశోధన యొక్క ఫలితాలు ఉపయోగకరంగా ఉండాలని, ఈ కిరణాలకు తన పేరు కూడా పెట్టరాదని కోరుకున్నాడు.

# మోర్ సూపర్ మార్కెట్ ను వెంటనే సీజ్ చేయాలి..

**– సూపర్ మార్కెట్ ముందు సిపిఎం ధర్నా**



తొలిఅడుగు, జనగామ, మార్చి 26 : జనగామ జిల్లా కేంద్రంలోని నెహ్రూ పార్కు రోడ్డులో గల మోర్ సూపర్ మార్కెట్లో కాలం చెల్లిపోయిన (ఎక్స్పైరీ తేదీ అయిపోయిన) తిను బండారాలను అమ్ముతూ పసిపిల్లల ప్రాణాలతో ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న మోర్ సూపర్ మార్కెట్ పై కఠిన చర్యలు తీసుకొని వెంటనే సీజ్ చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ డిమాండ్ చేశారు.. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నిన్న చీటకోడూరు కు చెందిన గ్రామానికి చెందిన ఒక రైతు బండారి లక్ష్మణ్ మోర్ సూపర్ మార్కెట్లో యోగాబార్ ఫ్రూట్స్ అండ్ నట్స్ సీడ్స్ అనే ప్యాకింగ్ ఫుడ్ ఐటమ్ ను వారి పిల్లల కోసం తీసుకపోవడం జరిగింది.అందులో ఉన్న ఐటమ్స్ తినిపించగా వారు అనారోగ్యానికి గురయ్యారు. తీరా ప్యాకింగ్ పైన డేట్ చూడగా మార్చ్ 19కే ఎక్స్పైరీ అయిపోయిందని చూసి ఈరోజు ఉదయం సూపర్ మార్కెట్కు వచ్చి సిబ్బందిని నిలదీయగా ఈ విషయం తెలిసిన సిపిఎం నాయకులు అక్కడికి చేరుకొని సూపర్ మార్కెట్లో ఎక్స్పైర్ డేట్ వస్తువులు అమ్ముతున్నందుకు ప్రజా ఆరోగ్యాన్ని పసిపిల్లల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నందుకు ఫుడ్ సేఫ్టీ ఆక్ట్ ప్రకారంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూపర్ మార్కెట్ ముందు ధర్నా నిర్వహించారు గతంలో కూడా 15 రోజుల క్రితం ఇలాంటి ఎక్స్పైర్ డేట్ అయిన తినుబండారాలని అమ్మితే వీరికి పైను కూడా వేశారని తెలిపారు ఫైన్ కట్టడం వీరికి పరిపాటి మారిందని ప్రజా ఆరోగ్యాన్ని మాత్రం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయమే జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా ప్రత్యేకమైన తనిఖీలు నిర్వహించి అన్ని సూపర్ మార్కెట్లు సక్రమంగా వినియోగదారులకు నాణ్యమైన తిరుబండారాలు వస్తువులు అమ్మే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈవిషయం జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ దృష్టికి ఫోను ద్వారా సమాచారం తెలియజేయగా వెంటనే వారు స్పందించి మున్సిపల్ కమిషనర్ వెంకటేశం కి ఆదేశాలు జారీ చేసి తక్షణం మోర్ సూపర్ మార్కెట్ ను సందర్శించి చర్యలు తీసుకోవాలని ఆదేశించిన వెంటనే వారి సిబ్బంది పులి శేఖర్ భాస్కర్ అక్కడికి చేరుకొని జనగామ పోలీస్ ఎస్ఐ రాజేష్ కానిస్టేబుల్ రామకృష్ణ సమక్షంలో ప్రస్తుతం మోర్ సూపర్ మార్కెట్ను మూసివేసి మున్సిపల్ సిబ్బందికి తాళాలు అప్పగించారు.. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య చందు నాయక్ పట్టణ కమిటీ సభ్యులు బొట్ల శ్రావణ్ పాము శ్రీకాంత్ బూడిద ప్రశాంత్ ధరావత్ మహేందర్ యాకన్న ఆర్య మల్లేష్ రాజా తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ మోడల్ ఇల్లు నిర్మాణానికి భూమి కేటాయింపు

**– నిరుపేద కుటుంబానికి వరం ఇందిరమ్మ ఇల్లు**
**– అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు**



తొలి అడుగు, చిన్నకోడూరు, మార్చి 26 : మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు పథకం లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండల కేంద్రం లో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ ఇల్లు కు గత నెలలో ఐకెపి ఆఫీస్ ఆవరణంలో వెనుక భాగం లో ప్రజలకు కనిపించకుండా నిర్మిస్తున్నారని అట్టి నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని సంబంధిత అధికారులు ఎంపీడీఓ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది విషయాన్నీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ మరియు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ అన్న దృష్టికి తీసుకువెళ్లారు. అదేవిధంగా ఆదేశాలతో ప్రజల సౌకర్యార్థం ప్రజలు సంచరించే ప్రదేశంలో నిర్మాణం చేపట్టాలని అందుకోసం దానికి సరిఅయినా భూమి కేటాయించాలని సంబంధిత అధికారులు తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు .వెంటనే స్పందించి తహసీల్దార్ ఆఫీస్ ఎదురుగా ఇందిరమ్మ మోడల్ ఇల్లు కు భూమి కేటాయించిన తహసీల్దార్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల ఉప అధ్యక్షులు సందబోయిన పరశురాములు, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు ఉడుత జయంత్ నాయకులు నముండ్ల వినోద్, నక్క రాజు, కల్లూరి సర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

# మైనింగ్ మాఫియాను అడ్డుకోవాలని వినతి



తొలిఅడుగు, సిద్దిపేట, మార్చి 26 : సిద్దిపేట జిల్లా ములుగు మండలం కొక్కొండ గ్రామం లో అక్రమంగా మట్టి తరలిస్తున్నారు తెల్లవారుజామున పట్టుకోవడం జరిగింది. ఈ అధికారుల అండదండలతో మైనింగ్ జరుపుతున్నా టిప్పర్ ల నెంబర్
%ూ08ఖ3422
ూ07ఖదీ5459
ూ36ే7389 అక్రమంగా తరలిస్తున్నారు. అలవాటుగా సాగుతున్న మట్టి దందాను ఆపాలని తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సిద్దిపేట జిల్లా నాయకులు పల్లె రమేష్ యాదవ్, కొక్కొండ బూత్ అధ్యక్షులు మురడి చరణ్, కార్యదర్శి వాల్లకటి సుధాకర్ మురడి బాబు, రాజమైన రాజు, మురడి భాస్కర్, రాజమైన నరేష్ తదితరులు ఉన్నారు.

# డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా బీచని బాలకృష్ణ

తొలిఅడుగు, కల్వకుర్తి మార్చి 26: కల్వకుర్తి మున్సిపాలిటీలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో బుధవారం కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుని ఎన్నిక నిర్వహించారు. ఎన్నికల్లో బీచని బాల కృష్ణ తన ప్రత్యర్థి పాపిశెట్టి శ్రీనివాస్ పై ఐదు ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. గత పది రోజులుగా మిల్లర్స్ ఎన్నికల కోసం విస్తృత ప్రచారం నిర్వహించారు. పోటీదారులు తమ విజయం కోసం ఓటర్లను కలిసి తాము విజయం సాధిస్తే ఏం చేస్తాం అని చెప్పి ఓట్లు అడిగారు. ఎన్నికల్లో మొత్తం 58 ఓట్లకు గాను 57 ఓట్లు పోలయ్యాయి. బాలకృష్ణకు 31 ఓట్లు రాగ పాపిశెట్టి శ్రీనివాస్ కు 26 ఓట్లు రావడంతో 5 ఓట్ల మెజారిటీతో బాలకృష్ణ గెలపొందినట్లు ఎన్నికల అధికారులుగా వివరించిన విజయభాస్కర్, వెంకట్ రెడ్డి లు ప్రకటించారు. విజయం సాధించిన బాలకృష్ణను జిల్లా రైస్ మిల్లర్లు శాలువాలతో ఘనంగా సత్కరించి మిఠాయిలు తినిపించారు. తన విజయం కోసం కృషి చేసిన వారితోపాటు ప్రతి ఒక్కరికి బాలకృష్ణ కృతజ్ఞతలు చెప్పారు. పెద్దల సహకారంతో మిల్లర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.



# అలోవెరా జెల్ కొంటున్నారా..?



తొలిఅడుగు, ఆరోగ్యం : మీరు అలోవెరా జెల్‌ను ఎంచుకుంటే అది ఎలాంటి సువాసనను కలిగి ఉండదని గుర్తుంచుకోండి. ఎందుకంటే నిజమైన అలోవెరా జెల్‌కు ఎటువంటి సువాసన లేదా వాసన ఉండదు. ప్రజలు తమ చర్మ సంరక్షణ దినచర్యలో అనేక విషయాలను చేర్చుకుంటారు. అందులో ఒకటి అలోవెరా జెల్. ఇది మీ చర్మాన్ని సహజంగా ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. చర్మంపై తేమను ఎక్కువ కాలం ఉంచుతుంది. అంతేకాకుండా ఇది మీ చర్మం ఛాయను కూడా మెరుగుపరుస్తుంది. ఇది కాకుండా అలోవెరా జెల్.. చికాకు లేదా వడదెబ్బకు కూడా చికిత్స చేస్తుంది. మార్కెట్లో అనేక రకాల అలోవెరా జెల్స్ అందుబాటులో ఉన్నాయి. వాటిలో కొన్ని నకిలీవి. ఇవి మీ చర్మానికి హాని కలిగిస్తాయి. ఇటువంటి పరిస్థితిలో సరైన అలోవెరా జెల్‌ను ఎంచు కోవడం చాలా ముఖ్యం. మీరు అలోవెరా జెల్‌ను ఎంచుకుంటే అది ఎలాంటి సువాసనను కలిగి ఉండదని గుర్తుంచుకోండి. ఎందుకంటే నిజమైన అలోవెరా జెల్‌కు ఎటువంటి సువాసన లేదా వాసన ఉండదు. దుకాణంలో కొనుగోలు చేసిన అలోవెరా జెల్‌లో పూల, తీపి లేదా ఔషధ సువాసన ఉంట, అది కలబంద గుజ్జు కాదని, సింథటిక్ సువాసనలు, సంకలనాలు జోడిరచారని అర్థం చేసుకోవాలి. అలోవెరా జెల్‌కి జోడిరచిన సింథటిక్ సువాసన కూడా చర్మం చికాకును కలిగిస్తుంది. కొన్నిసార్లు అలోవెరా జెల్‌లో ప్రిజర్వేటివ్స్ జోడిస్తారు. కాబట్టి అవి చాలా కాలం పాటు సురక్షితంగా ఉంటాయి. అలోవెరా జెల్‌లో ఉపయోగించే ప్రిజర్వేటివ్‌లు సహజంగా ఉంటే దాని గరిష్ట షెల్ఫ్ జీవితం 12 నెలలు ఉంటుంది. కాబట్టి ఉపయోగించిన సంరక్షణకారుల రకం కోసం లేబుల్‌ను తనిఖీ చేయండి. మార్కెట్‌లో లభించే అనేక అలోవెరా జెల్స్ ఆకుపచ్చ లేదా పసుపు రంగులో ఉంటాయి. ఇవి నిజమైన రంగులు కావు. ఉత్పత్తులను ఆకర్షణీయంగా మార్చడానికి కృత్రిమ రంగులు యాడ్ చేస్తారు. ఆకుల నుండి లభించే స్వచ్ఛమైన కలబంద సారం రంగులేనిది. కాబట్టి మీరు దుకాణం నుండి కొనుగోలు చేసే జెల్‌లో ఎలాంటి రంగులు లేవని నిర్ధారించుకున్న తర్వాతే కొనుగోలు చేయాలి.

# పెరుగు తినేటప్పుడు
## ఈ తప్పులు చేస్తే ఆరోగ్యానికి ముప్పు..!



తొలిఅడుగు, ఆరోగ్యం : పెరుగు ఆరోగ్యానికి మేలు చేసే ఆహారం. ఇది జీర్ణక్రియను మెరుగుపరిచే ప్రోబయోటిక్స్‌ను కలిగి ఉంది. కానీ పెరుగును తినేటప్పుడు కొన్ని తప్పులు చేస్తే ఆరోగ్య సమస్యలు ఎదురవచ్చు అంటున్నారు వైద్య నిపుణులు. సరైన విధంగా పెరుగును తీసుకోవడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. పెరుగు అనేది ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే ఆహారం. ఇది శరీరాన్ని చల్లబరిచే గుణాలు కలిగి ఉండటంతో వేసవిలో చాలామంది దీనిని అధికంగా తింటారు. అంతేకాదు ప్రొబయోటిక్ లక్షణాలతో జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అయితే పెరుగును తినేటప్పుడు కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు తీసుకోకపోతే కొన్ని ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి. ఉదయాన్నే నేరుగా పెరుగును తీసుకోవడం కొందరికి అలవాటు. అయితే ఇది ఆరోగ్యానికి మంచిది కాదు. ఎందుకంటే ఖాళీ కడుపుతో పెరుగును తీసుకోవడం వల్ల పేగుల్లో అనవసరమైన బ్యాక్టీరియాలు పెరిగే అవకాశం ఉంది. ఇది జీర్ణ సమస్యలకు దారి తీస్తుంది. కాబట్టి పెరుగును మధ్యాహ్నం లేదా భోజనంతో పాటు తీసుకోవడం ఉత్తమం. చాలా మంది పెరుగును పాలతో కలిపి తింటుంటారు. కానీ ఇది జీర్ణ వ్యవస్థకు భారమయ్యే అవకాశం ఉంది. పెరుగులో మంచి బ్యాక్టీరియాలు ఉన్నప్పటికీ పాలతో కలిపి తీసుకోవడం వల్ల బ్లోటింగ్, ఎసిడిటీ సమస్యలు రావచ్చు. కాబట్టి పెరుగును నీటితో కలిపి మజ్జిగగా తాగడం ఉత్తమం. చాలా మంది పెరుగును తినేటప్పుడు ఉప్పు లేదా చక్కెర కలుపుతారు. కానీ ఇది ఆరోగ్యానికి మంచిది కాదు. ఉప్పు కలిపితే పెరుగులోని ప్రొబయోటిక్ లక్షణాలు తగ్గిపోతాయి. అదే విధంగా చక్కెర కలిపితే డ్కెజెషన్ సమస్యలు ఏర్పడే అవకాశం ఉంటుంది. తీపి కావాలనుకుంటే ప్రాసెస్డ్ షుగర్ కంటే బెల్లం లేదా తేనె కలిపి తినడం ఉత్తమం. కొంతమంది పెరుగులో అరటిపండు, మామిడిపండు, స్ట్రాబెర్రీ వంటి పండ్లు కలిపి తింటారు. అయితే ఇది శరీరానికి అంత మంచిది కాదు. పెరుగులో చల్లని లక్షణాలు ఉంటాయి, కానీ మామిడిపండు వేడిగా పనిచేస్తుంది. ఈ రెండిరటిని కలిపితే జీర్ణకోశంలో అసమతుల్యత ఏర్పడే అవకాశం ఉంది. అలాగే ఉల్లిపాయ లేదా దోసకాయతో కలిపి తింటే జీర్ణ సమస్యలు తలెత్తే అవకాశముంది. కాబట్టి పెరుగును ఇతర పదార్థాలతో కలపకుండా ప్రత్యేకంగా తినడం ఉత్తమం. కొందరికి రాత్రిపూట పెరుగును తినే అలవాటు ఉంటుంది. అయితే పెరుగులో చల్లబరిచే గుణాలు ఉండటంతో ఇది శరీరంలోని కఫాన్ని పెంచుతుంది.

# పెదవులు ఎందుకు పగులుతాయి?



తొలిఅడుగు, ఆరోగ్యం : మామూలుగా శీతాకాలంలో చాలామందికి పెదవులు పగలడం మనం చూసే ఉంటాం. ఎక్కువ శాతం మందికి శీతాకాలంలోనే పెదవులు పగులుతూ ఉంటాయి. కానీ కొంతమందికి మాత్రం సీజన్ తో సంబంధం లేకుండా అన్ని రకాల సీజన్ లలో పెదవులు పగిలి ఒక్కోసారి రక్తం వచ్చి తీవ్ర ఇబ్బంది పెడుతూ ఉంటాయి. అయితే ఇలా పెదవులు పగిలినప్పుడు చాలామంది అనేక రకాల క్రీమ్లు జెల్ లు అప్లై చేస్తూ ఉంటారు. అవి కొద్దిసేపు మాత్రమే ఉండి ఆ తర్వాత మళ్లీ పెదవులు డ్రై గా మారుతూ ఉంటాయి. ఇలా పెదవులు డ్రైగా మారినప్పుడు కొంతమంది నాలుకతో తడి చేస్తూ ఉంటారు. అయితే ఇలా అస్సలు చేయకూడదని చెబుతున్నారు. శరీరంలో పోషకాలను లోపించినప్పుడు పెదవులు పగిలే అవకాశం ఉంటుందట. శరీరంలో ఎటువంటి పోషకాలు లోపించినప్పుడు పెదవులు పగులుతాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. పెదవులపై చర్మం చాలా సున్నితంగా ఉంటుంది. అందుకే గాలి ఎక్కువగా వీచినా చలి పెట్టిన సూర్యరశ్మి ఎక్కువగా ఉన్నా కూడా వెంటనే పెదవులు పగులుతూ ఉంటాయి. అంతర్గత పరిస్థితులు కూడా ఒక్కోసారి పెదవులపై ప్రభావాన్ని చూపిస్తూ ఉంటాయి. డిహైడ్రేషన్ కారణంగా కూడా పెదవులు ఇలా పగులుతూ ఉంటాయి. విటమిన్ బి లోపం వల్ల కూడా మన పెదవులు పగులుతుంటాయట. నవ్వుతున్నప్పుడు నోటి మూలల్లో పగుళ్లు కనిపిస్తే మాత్రం మీకు ఖచ్చితంగా విటమిన్ బి లోపం ఉన్నట్టే అంటున్నారు. విటమిన్ బి అనేది నీటిలో కరిగే విటమిన్ల సమూహం అని చెబుతున్నారు. ఇవి శరీరంలోని వివిధ కార్యకలాపాలకు చాలా అవసరం అని చెబుతున్నారు. మీ శరీరంలో ఈ, బి విటమిన్లు లేకపోతే మీ పెదవులు పొడిబారుతాయట. అలాగే విటమిన్ బి12 లోపం వల్ల కూడా పెదవుల పగుళ్లు, బొబ్బలు ఏర్పడతాయని చెబుతున్నారు. మాంసాహారులతో పోల్చుకుంటే శాఖాహారులకు విటమిన్ బీ 12 లోపం ఎక్కువగా ఉంటుందట. ఎందుకంటే విటమిన్ బి 12 ప్రధానంగా మాంసం లోనే కనిపిస్తుందని చెబుతున్నారు. పాల ఉత్పత్తులు గింజలు ఆకుకూరల్లో కూడా ఈ విటమిన్ బి12 ఉంటుంది. అదేవిధంగా విటమిన్ సి లోపం వల్ల కూడా జుట్టుకు, చర్మానికి సంబంధించిన సమస్యలు వస్తాయట. విటమిన్ సి కూడా మన పెదవులకు ఎంతో అవసరమైన పోషకం. అందుకే మీ శరీరంలో విటమిన్ సి లోపం ఉంటే పెదవులు పొడిబారుతాయట. అలాగే పగుళ్లు కూడా వస్తాయట. నారింజ, టాన్జేరిన్లు, నిమ్మకాయలు, ద్రాక్ష, టమోటాలు, బంగాళాదుంపలు, బ్రోకలీ, స్ట్రాబెర్రీ, క్యాప్సికమ్ వంటి సిట్రస్ పండ్లను తింటే విటమిన్ సి అందుతుందని చెబుతున్నారు. మన శరీరానికి అవసరమైన ముఖ్యమైన ఖనిజాల్లో జింక్ కూడా ఒకటి. ఇది మన పెదవులను ఆరోగ్యంగా, ఆకర్షణీయంగా ఉంచడంలో ఎంతగానో సహాయపడుతుందట. ఆరోగ్యకరమైన రోగనిరోధక వ్యవస్థకు జింక్ కూడా చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, శరీరంలోని మిగిలిన భాగాలతో పాటుగా పెదవులు ఆరోగ్యంగా ఉండటానికి జింక్ సరఫరా అవసరం అని చెబుతున్నారు. అలాగే శరీరంలో ఐరన్ లోపించినప్పుడు కూడా పెదవులు పొడిబారుతాయట. కాబట్టి మీకు కూడా ఇలా పెదవులు పగులుతుంటే ఆయా విటమిన్లు కలిగిన ఆహార పదార్థాలు చేర్చుకోవడం వల్ల ఈ పెదవులు పొడిబారే సమస్య నుంచి ఈజీగా బయటపడవచ్చని చెబుతున్నారు.

## ఆహారం తిన్నవెంటనే
# గ్యాస్ సమస్య వస్తుందా?



తొలిఅడుగు, ఆరోగ్యం : చాలా మంది తిన్న వెంటనే కడుపులో తీవ్రమైన గ్యాస్ ఏర్పడే సమస్యతో బాధపడుతుంటారు. ఇది ఎవరికైనా వచ్చే సమస్య. దీని వెనుక అనేక కారణాలు ఉండవచ్చు. ఇటువంటి పరిస్థితిలో ఆయుర్వేదంలో కొన్ని సుగంధ ద్రవ్యాలు ఉన్నాయి. చాలా మంది తిన్న వెంటనే కడుపులో తీవ్రమైన గ్యాస్ ఏర్పడే సమస్యతో బాధపడుతుంటారు. ఇది ఎవరికైనా వచ్చే సమస్య. దీని వెనుక అనేక కారణాలు ఉండవచ్చు. ఇటువంటి పరిస్థితిలో ఆయుర్వేదంలో కొన్ని సుగంధ ద్రవ్యాలు ఉన్నాయి. వీటిని వాడటం వల్ల ఈ సమస్య నుండి తక్షణ ఉపశమనం లభిస్తుంది. జీర్ణక్రియను మెరుగు పరచడంలో సెలెరీ సహాయపడుతుంది. ఇది గ్యాస్, ఉబ్బరం సమస్యను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. కడుపు మంటను తగ్గించే యాంటీ ఇన్ఫ్ల మేటరీ, యాంటీ-స్పాస్మోడిక్ లక్షణాలు సెలెరీలో కనిపిస్తాయి. సోంపులో అనె థోల్ అనే మూలకం ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను శాంతపరచడంలో సహాయపడు తుంది. సోంపు పేగు కండరాలను కూడా సడలిస్తుంది. తద్వారా పేగులను బలోపేతం చేస్తుంది. సోంపు తీసుకోవడం వల్ల గ్యాస్, ఉబ్బరం సమస్య నుండి ఉపశ మనం లభిస్తుంది. గ్యాస్, అపానవాయువు సమస్యను తగ్గించడంలో జీలకర్ర కూడా చాలా సహాయపడు తుంది. జీల కర్ర తీసుకోవడం వల్ల మలబద్ధకం నుండి ఉపశమనం లభిస్తుంది. జీలకర్రలో అపానవాయువు నిరోధక లక్షణాలు ఉన్నాయి. ఇవి అపానవాయువు నుండి ఉపశమనం కలిగిస్తాయి. అల్లంలో జింజెరాల్ అనే మూలకం ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయ పడుతుంది. ఇది గ్యాస్, ఉబ్బ రాన్ని తగ్గిం చడంలో కూడా చాలా ప్రభావ వంతంగా ఉంటుంది. ఇంగువలో యాంటిస్పాస్మోడిక్ లక్షణాలు ఉన్నాయి. ఇది కడుపు కండరాలను సడలించడంలో సహా యపడుతుంది. ఇది గ్యాస్, ఉబ్బరం తగ్గి ంచడంలో కూడా సహాయపడుతుంది.

## శనగలు, బెల్లం కలిపి తింటే
# శరీరంలో ఏం జరుగుతుందంటే..



తొలిఅడుగు, ఆరోగ్యం : శనగలు బెల్లం.. కలిపి తింటే ఏమౌతుందో తెలియకుండానే మనం తరచూ తింటూనే ఉంటాం.. కానీ, ఇలాంటి ఫుడ్ కాంబినేషన్‌లో అద్భు తమైన ఆరోగ్య ప్రయోజనాలు దాగివు న్నాయని పోషకాహార నిపుణులు చెబు తున్నారు. వేయించిన శనగలు, బెల్లం కలిపి తినటం వల్ల శరీరానికి కావాల్సిన పోషక విలువ ఎన్ని ఉన్నాయో తెలిస్తే నిజంగా ఆశ్చర్యపోతారు. ప్రతి ఇంట్లోనూ బెల్లం, శనగలు తప్పనిసరిగా ఉండే ఆహార పదార్థాలు. బెల్లం, శనగలను కలిపినపుడు అది విటమిన్లు, ఖనిజాలతో నిండిన మంచి పౌష్టికాహారం అవుతుంది. వేయించిన శనగల్లో ప్రోటీన్స్ పుష్కలంగా ఉంటాయి. బెల్లం యాంటీ యాక్సిడెం ట్లతో నిండి ఉంటుంది. బెల్లం లో జింక్, సెలీనియంలు ఎక్కువగా ఉంటాయి. వేయించిన శనగలు విటమిన్ బి6, విటమిన్ సి, ఫోలేట్, నియాసిన్, థియా మిన్, రిబోఫ్లేవిన్, మాంగనీస్, ఐరన్ ఇలా ఎన్నో విటమిన్స్ ఉంటాయి. రక్తహీ నత లేదా కడుపు సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారిని శనగలు, బెల్లం కలిపి తినాలని నిపుణులు చెబుతున్నారు. పప్పులో ఫైబర్ పుష్కలంగా ఉన్నప్పటికీ, ఇందులో పోష కాలు పుష్కలంగా ఉంటా యి. రెండిరటినీ కలిపి తినడం మంచిది. ఇది శరీరంలోని ప్రతి బలహీనతను తొలగిస్తుంది. జీవక్రియను మెరుగుపరుస్తుంది. బెల్లం, వేయించిన శనగలు రెండూ జింక్‌తో నిండి ఉంటా యి, ఇది శరీరంలో 300 ఎంజైమ్‌లను యాక్టివేట్ చేస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శ్వాస సంబంధిత సమస్యలతో బాధపడేవారికి ఈ రెండు కలిపి తింటే మంచిది. వారు పడుకునే ముందు రాత్రి కొంచెం వేపిన శనగలు, బెల్లంలను పాలతో కలిపి తీసుకోవాలి. ఇది మీ ఊపిరితిత్తులను శుభ్రం చేయడానికి మరియు కాలుష్య సంబంధిత వ్యాధుల నుండి త్వరగా కోలుకోవడానికి సహాయపడుతుంది. బెల్లంలోని ఐరన్, శనగల్లోని ప్రోటీన్, రుతుస్రావం సమయంలో స్త్రీ రక్తం కోల్పోడానికి, తమను తాము తిరిగి శక్తివంతం చేసుకోవడానికి ఈ పోషకాలు రెండూ ముఖ్యమైనవి. దీనిలో ఉన్న పొటాషియం వాళ్ళ స్ట్రోక్, గుండెపోటు వంటి కార్డియాక్ సిస్టమ్ కు సంబంధించిన సమస్యలు రాకుండా సాయపడుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి ఈ ఫుడ్ బెస్ట్ ఆప్షన్. బెల్లం, శనగలు కలిపి తినడం వల్ల మీ జీవక్రి యను పెంచుతుంది. ఉబకాయంతో బాధపడేవారిలో బరువు తగ్గడానికి సాయపడుతుంది.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# త్రిష షాకింగ్ నిర్ణయం..

## ఇక సినిమాలకు గుడ్ బై చెప్పి అలా చేయనుందా.?




తొలిఅడుగు, సినిమా గత రెండు దశాబ్దాలుగా సినీరంగంలో వరుస సినిమాలతో దూసుకుపోతుంది త్రిష. తెలుగు, తమిళం, హిందీ భాషలలో అనేక చిత్రాల్లో నటించి మెప్పించింది. కెరీర్ తొలినాళ్లల్లో సైడ్ రోల్స్ పోషించిన ఈ బ్యూటీ.. నీ మనసు నాకు తెలుసు సినిమాతో హీరోయిన్ గా మారింది. ఆ తర్వాత తెలుగులో ప్రభాస్ జోడిగా వర్షం సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది స్టార్ హీరోయిన్ త్రిష ఒకానొక సమయంలో టాలీవుడ్ ను ఏలింది. వరుస సినిమాలతో తెలుగులో బిజీగా గడిపిన ఈ ముద్దుగుమ్మ ఆతర్వాత తమిళ్ సినిమాలతో బిజీ అయ్యింది. తెలుగులో త్రిష ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించింది. అలాగే దాదాపు అందరు స్టార్ హీరోలతో నటించి మెప్పించింది. కాగా ఈ మధ్య కాలంలో త్రిష తమిళ్ సినిమాలకే పరిమితం అయ్యింది. ఇక ఇప్పుడు తెలుగులో సినిమా చేస్తుంది ఈ ముద్దుగుమ్మ. మెగాస్టార్ సి చిరంజీవి హీరోగా నటిస్తున్న విశ్వంభర సినిమలో త్రిష హీరోయిన్ గా నటిస్తుంది. అలాగే తమిళ్ లోనూ వరుసగా సినిమాలు చేస్తుంది ఈ చిన్నది. దళపతి విజయ్ 69 సినిమాతో పాటు , అజిత్ నయా మూవీలోనూ నటిస్తుంది.

ఇదిలా ఉంటే త్రిషకు సంబంధించిన న్యూస్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. త్రిష ఇక పై సినిమాలకు గుడ్ బై చెప్పనుంది తెలుస్తుంది. ఇప్పుడు ఈవార్త కోలీవుడ్ తో పాటు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. త్రిష ఇక సినిమాలకు గుడ్ బై చెప్పనుందని టాక్ వినిపిస్తుంది. త్రిష ఇక పై సినిమాలకు గుడ్ బై చెప్పి రాజకీయ పార్టీలో జాయిన్ అవ్వనుందని అంటున్నారు. మరి ఈ వార్తల్లో వాస్తవం ఎంత అన్నది తెలియదు కానీ సోషల్ మీడియాలో మాత్రం ఈ వార్త తెగ ట్రెండ్ అవుతుంది.

త్రిష సినిమాలకు గుడ్ బై చెప్పి దళపతి విజయ్ ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీలో జాయిన్ అవుతుందని కోలీవుడ్ లో టాక్ వినిపిస్తుంది. కానీ ఈ వార్తల్లో వాస్తవం లేదని తెలుస్తుంది. త్రిష తెలుగులో ఎన్టీఆర్, ప్రభాస్, మహేష్ బాబు, పవన్ కళ్యాణ్ లాంటి స్టార్ హీరోలతో పాటు వెంకటేష్, చిరంజీవి, నాగార్జున, బాలకృష్ణ లాంటి సీనియర్ హీరోలతోనూ నటిస్తుంచింది. అలాగే తమిళ్ లోనూ అందరు స్టార్స్ తో నటించింది. త్రిష సినిమాలకు గుడ్ బై చెప్తుందన్న వార్తలను ఆమె అభిమానులు కొట్టిపారేస్తున్నారు



## టీజర్ నెక్స్ లెవెల్లో ఉంటుంది

తొలిఅడుగు, సినిమా గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సాన దర్శకత్వంలో సినిమా చే స్తున్న సంగతి తెలిసిందే. విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో స్పో ర్ట్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. చరణ్ కెరీర్‌లో 16వ సినిమాగా రూపొందుతున్న ఈ మూవీని దర్శకుడు బు చ్చిబాబు సమ్‌థింగ్ స్పెషల్‌గా తెరకెక్కిస్తున్నాడు. ఈ సినిమాకు సంబంధించిన హైదరాబాద్ షెడ్యూల్ తా జాగా పూర్తయింది. ఈ షెడ్యూల్‌లో కన్నడ స్టార్ హీ రో శివ రాజ్ కుమార్ కూడా పాల్గొన్నారు. ఇప్పటి కే హైదరాబాద్‌లో రెండు షెడ్యూల్స్ ను పూర్తి చేసుకున్న ఆర్సీ16 మూవీ తదుపరి షెడ్యూల్ కోసం ఢిల్లీ వెళ్లనున్నట్లు తెలిసింది. ఢిల్లీలో జామా మసీదుతో పాటూ మరికొన్ని ప్రదేశాల్లో సినిమాలోని కీలక సీన్స్ ను తెరకెక్కించనున్నారట. జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన టైటిల్ ను గురువారం రామ్ చరణ్ పుట్టిన రోజు సందర్భం గా ప్రకటించడానికి దర్శకనిర్మాతలు ప్లాన్ చేస్తున్నా రు. ఇదివరకే టీజర్ కట్ కూడా అయిందని, టీజర్ నెక్స్ లెవెల్ లో ఉందని అంటున్నారు. సినిమాలో చ రణ్ ఎలా కనిపిస్తాడా? అతని లుక్ ఎలా ఉం టుందా అని చూడ్డానికి మెగా ఫ్యాన్స్‌తో పాటూ అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఇక ఈ సినిమాకు ముందు నుంచి పెద్ది అనే టైటిల్ ను పరిశీలిస్తున్నార ని వార్తలు వచ్చాయి. ఈ సినిమాకు ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమాను వృద్ధి

## విక్రమ్ సినిమాకు ఇలాంటి పరిస్థితా



తొలిఅడుగు, సినిమా : ఒకప్పుడు అపరిచితుడు టైంలో విక్రమ్ సినిమాల ఓపెనింగ్స్ కి ట్రేడ్ మతులు పోయేవి. తర్వాత వచ్చే వాటికి డిమాండ్ పెరిగి డిస్ట్రిబ్యూటర్లు అత్యధిక రేట్లు ఆఫర్ చేసేవాళ్ళు. ఈ హవా కొంతకాలం కొనసాగింది. ముఖ్యంగా ఐ వచ్చినప్పుడు మొదటి రోజు చాలా సెంటర్లలో రికార్డు నెంబర్లు నమోదు కావడం థియేటర్ ఎక్స్ పీరియన్స్ చేసినవాళ్లకు గుర్తే. కానీ అదంతా గతం. ఇప్పుడు విక్రమ్ మార్కెట్ బాగా డౌన్ అయిపోయింది. పొన్నియిన్ సెల్వన్ తమిళంలో అంత పెద్ద విజయం సాధించినా తెలుగులో మాత్రం జస్ట్ యావరేజ్ అనిపించుకుంది. తంగలాన్ రెండు రోజులు హడావిడి చేసి తర్వాత ఆగిపోయింది.గురువారం వీరధీరశూర పార్ట్ 2 వస్తోంది. బుకింగ్స్ ఏ మాత్రం ఆశాజనకంగా లేవు. ప్రమోషన్లు కూడా ఒక రోజు విక్రమ్ టీమ్ వచ్చి మీడియాని కలిసి, ప్రెస్ మీట్ చేసి, ఇంటర్వ్యూలు ఇవ్వడం తప్ప ఇంకేం చేయలేకపోయింది. తమిళంలో బుకింగ్స్ కూడా భీభత్సంగా లేవు. ఉన్నంతలో మెల్లగా ఊపందుకుంటున్నాయి. ఎల్2 ఎంపురాన్ దెబ్బకు కేరళ, కర్ణాటకలో విక్రమ్ కు పెను సవాళ్లు ఎదురవుతున్నాయి. మన దగ్గరేమో మ్యాడ్ స్క్వేర్, రాబిన్ హుడ్ వల్ల ఎక్కువ థియేటర్లు దొరకడం అనుమానంగా ఉంది. కాకపోతే మార్చి 27 గురువారం రావడం వల్ల ఒక రోజు ఎక్కువ స్క్రీన్లలో వేసుకునే ఛాన్స్ దక్కింది. ఏదైనా చాలా బాగుందనే టాక్ వస్తే తప్ప వీరధీరశూర పార్ట్ 2 అద్భుతాలు చేయడం కష్టమే. ఒక రాత్రి జరిగే సంఘటనల చుట్టూ విక్రమ్, ఎస్జె సూర్య, సూరజ్ పాత్రల మధ్య విలేజ్ డ్రామాగా దర్శకుడు అరుణ్ కుమార్ దీన్ని రూపొందించారు. ఇతగాడికి మంచి ట్రాక్ రికార్డు ఉంది. కాకపోతే రిలీజ్ టైమింగ్ తేడా కొడుతోందని చియాన్ ఫ్యాన్స్ తెగ ఫీలవుతున్నారు. ఒక వారం పది రోజులు ముందే వచ్చి ఉంటే సోలో రిలీజ్ తో వసూళ్లు దక్కేవని, ఇప్పుడు మరో నాలుగు సినిమాలతో పంచుకునే పరిస్థితి వచ్చిందని వాపోతున్నారు. మరి విక్రమ్ అంతగా నమ్ముకున్న ఈ వీరుడు ధీరుడు ఏం చేస్తాడో లెట్ వెయిట్ అండ్ సీ.

## రాబిన్‌హుడ్ ఫన్ సినిమా



తొలిఅడుగు, సినిమా : హీరో నితిన్ హైలీ యాంటిసిపేటెడ్ హీ స్ట్ కామెడీ ఎంటర్ టైనర్ రాబిన్‌హుడ్. శ్రీలీల కథానాయికగా నటించింది. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ హైబడ్జెట్‌తో నిర్మించింది. ఈ చిత్రంలో నట కిరీ టి రాజేంద్రప్రసాద్ కీలక పా త్ర పోషించారు. ఆస్ట్రేలియా డైనమిక్ క్రికెటర్ డేవిడ్ వార్న ర్ ప్రత్యేక అతిధి పాత్రలో న టించారు. ఈ సినిమా మార్చి 28న థియేటర్లలో విడుదల కు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రీలీల విలేకరుల సమావేశంలో మా ట్లాడుతూ “–ఇందులో నా పా త్ర పేరు నీరా వాసుదేవ్. ఫారిన్ నుంచి ఇండియా వచ్చిన అమ్మాయిగా కనిపిస్తాను. తను తన సొంత ప్రపంచంలో ఉంటుంది. ఈ ప్రపంచమంతా తన చుట్టూనే ఉంటుందని అనుకుంటుంది. ఈ క్యారెక్టర్ చాలా క్యూట్ అండ్ బబ్లీగా ఉంటుంది. తప్పకుండా అందరికీ నచ్చుతుంది. నితిన్‌తో వర్క్ చేయడం చాలా కంఫర్ట్‌గా ఉంటుంది. చాలా ప్రశాంతంగా ఉంటుంది. ఆయన ఫ్యామిలీ పర్సన్‌లాగా ఉంటారు. సినిమాని ఆడియన్స్ మంచి హిట్ చేస్తారనే నమ్మకం ఉంది. ఈ సినిమాతో నితిన్, నాది హిట్ జంట అవుతుందనే నమ్మకం ఉంది. –వెన్నెల కిషోర్, రాజేంద్రప్రసాద్ ట్రాక్ షూట్ చేస్తున్నప్పుడే పడి పడి నవ్వాము. ఇందులో వెన్నెల కిషోర్ కామెడీని చాలా ఎంజాయ్ చేశాను. మా ఇద్దరి మధ్య వచ్చే సీన్స్ కూడా హిలేరియస్‌గా ఉంటాయి. ఇంత ఫన్ ఉన్న సినిమాని నా కెరీర్‌లో ఇప్పటివరకు చేయలేదు. నా కెరీర్‌లో పూర్తి ఫన్ ఎంటర్‌టైనర్‌గా నిలిచే సినిమా ఇది. ఇక ప్రస్తుతం పరాశక్తి సినిమా చేస్తున్నాను. రవితేజతో మాస్ జాతర చేస్తున్నాను. కన్నడ–, తెలుగులో జూనియర్ సినిమా చేస్తున్నా. ఇంకొన్ని సినిమాలు ఉన్నాయి. మేకర్స్ ప్రకటిస్తారు”అని అన్నారు.

# రోహిత్ శర్మపై సిరాజ్ కామెంట్స్!



తొలిఅడుగు, ప్రస్తుతం క్రికెట్ అభిమానులంతా ఐపీఎల్ మూడ్‌లో ఉన్నారు. ఐపీఎల్ కంటే ముందు టీమిండియా ఛాంపియన్స్ ట్రోఫీ సాధించడంతో ఫుల్ ఖుషీ అయిన భారత క్రికెట్ అభిమానులు ఆ తర్వాత.. ఐపీఎల్ రాకతో ఎవరి టీమ్స్‌కు వాళ్లు సపోర్ట్స్‌గా మారిపోయారు. ఇప్పటికే అన్ని టీమ్స్ ఒక్కో మ్యాచ్ ఆడేశాయి. మంగళవారం అహ్మదాబాద్‌లో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్‌పై పంజాబ్ కింగ్స్ విజయం సాధించింది. అయితే ఈ మ్యాచ్ తర్వాత టీమిండియా క్రికెటర్, గుజరాత్ టైటాన్స్ తరఫున ఆడుతున్న మొహమ్మద్ సిరాజ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపిక కాకపోవడంపై స్పందిస్తూ.. "రోహిత్ శర్మ ఎల్లప్పుడూ జట్టుకు ఏది మంచిదో అదే చేస్తాడు. దుబాయ్‌లో ఫాస్ట్ బౌలర్లతో పెద్దగా ఉండదని అతనికి తెలుసు, అందుకే అతను జట్టులోకి స్పిన్నర్లను తీసుకొని ఛాంపియన్స్ ట్రోఫీని గెలిపించాడు." అని మొహమ్మద్ సిరాజ్ అన్నారు. ఈ విషయంపై గతంలో కూడా ఒకసారి స్పందించిన సిరాజ్.. సెలెక్ట్ అవ్వడం తన చేతుల్లో లేదని, కేవలం బాల్ మాత్రమే తన చేతుల్లో ఉందని, నేను ఏదైనా చేస్తే దాంతోనే చేయాలని సిరాజ్ తెలిపాడు. ఇప్పుడు రోహిత్ శర్మను ఉద్దేశిస్తూ.. అతను తీసుకున్న నిర్ణయం సరైందే అని పేర్కొన్నాడు. కాగా, వన్డేలో మంచి రికార్డు కలిగి ఉన్న సిరాజ్‌ను ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపిక చేయకపోవడంపై తీవ్ర విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. బుమ్రా గాయపడినా.. కూడా సిరాజ్‌ను కాకుండా, కొత్త కుర్రాడు హర్షిత్ రాణాను జట్టులోకి తీసుకున్నారు కానీ, సిరాజ్‌ను మాత్రం కన్సిడర్ చేయలేదు. దీనిపై కెప్టెన్ రోహిత్ శర్మ అప్పుడే క్లారిటీ ఇచ్చా డు. సిరాజ్ కొత్త బాల్‌తో అద్భుతంగా బౌలింగ్ చేస్తున్నా.. పాత బాల్‌తో అంతే ఎఫెక్టివ్‌గా ఉండ లేకపోతున్నాడని,

## ఆ టీమ్‌కు షాక్..

# పిచ్ మార్చమని అడిగిన కెప్టెన్!



తొలిఅడుగు, ఐపీఎల్ 2025లో ఆర్సీబీతో ఓడిన తర్వాత, కేకేఆర్ కెప్టెన్ అజింక్య రహానె ఏడెన్ గార్డెన్స్ పిచ్ మార్పు కోసం విజ్ఞప్తి చేశాడు. అయితే, పిచ్ క్యూరేటర్ సుజన్ ముఖర్జీ ఈ వినతిని తిరస్కరించాడు. పిచ్ స్వభావాన్ని మార్చేందుకు అనుమతి లేదని, 2015 నుండి పిచ్ ఇదే స్థితిలో ఉందని ఆయన తెలిపారు. ఐపీఎల్ 2025లో భాగంగా అన్ని టీమ్స్ ఒక్కో మ్యాచ్ ఆడేశాయి. అయితే ఈ 18వ ఐపీఎల్ సీజన్ ఆరంభ మ్యాచ్‌లో డిఫెండిరగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు, హ్యూజ్ ఫ్యాన్ బేస్ ఉన్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తలపడిరది. ఆ మ్యాచ్‌లో ఆర్సీబీ, కేకేఆర్‌ను పూర్తిగా డామినేట్ చేసి కంఫర్ట్‌బుల్‌గా గెలిచింది. తొలి మ్యాచ్‌లో తమ సొంత గ్రౌండ్‌లో, తమ అభిమానుల మధ్య ఈ ఓటమిని కేకేఆర్ కెప్టెన్ అజింక్యా రహానె జీర్ణించుకోలేకపోయాడు. ఈ క్రమంలోనే తర్వాతి మ్యాచ్‌లో ఎలాగైనా గెలవాలనే కసితో తన వద్ద ఉన్న అన్ని అవకాశాలు వాడుకోవాలని డిసైడ్ అయ్యాడు.అందుకోసం ఏకంగా ఎంతో ప్రతిష్టాత్మక కోల్‌కతా ఈడెన్ గార్డెన్స్ పిచ్‌నే మార్చేయాల్సిందిగా ఈడెన్ స్టేడియం పిచ్ క్యూరేటర్ సుజన్ ముఖర్జీని కోరినట్లు తెలుస్తోంది. అయితే.. ఈ విషయంలో క్యూరేటర్ ముఖర్జీ చాలా వైల్డ్‌గా రియాక్ట్ అయ్యారు. తాను క్యూరేటర్‌గా ఉన్నంత వరకు ఈడెన్ పిచ్ మారదంటూ స్పష్టం చేశారు. కేకేఆర్ కెప్టెన్ అజింక్యా రహానె చేసిన రిక్వెస్ట్‌ను ఆయన ఒప్పుకోలేదు. ఆర్సీబీతో మ్యాచ్ ఓడిపోయిన తర్వాత రహానె మాట్లాడుతూ.. పిచ్ స్పిన్‌కు అనుకూలిస్తుందని అనుకున్నాం.. కానీ, రెండు రోజులుగా పిచ్‌ను పట్టాలతో కప్పి ఉంచారంటూ.. పరోక్షంగా పిచ్ క్యూరేటర్‌పై రహానె విమర్శలు చేశాడు. దీనిపై క్యూరేటర్ స్పందిస్తూ.. ఎన్నో ఏళ్లుగా ఈడెన్ పిచ్ ఇలాగే ఉంది, ఇది నాది సహన స్వెజం. ఇక్కడ ఇష్టం వచ్చినట్లు పిచ్‌ను మార్చి, దాన్ని స్వభావాన్ని నేను దెబ్బతీయలేను అంటూ ముఖర్జీ వెల్లడిరచారు.

# సంచలన నిజాలు వెల్లడిరచిన హెడ్ కోచ్



తొలిఅడుగు, ఐపీఎల్ 2025లో అశుతోష్ శర్మ అద్భుత ప్రదర్శన చేశాడు. తొలి మ్యాచ్‌లోనే 31 బంతుల్లో 66 పరుగులు సాధించి ఢల్లీని విజయం సాధించేలా చేశాడు. అయితే రంజీ ట్రోఫీలో ముందు సెలెక్టర్లు అవకాశం ఇవ్వలేదు, బ్యాటింగ్ తెలియదని కూడా అన్నారు. కానీ, అశుతోష్ తన సామర్థ్యాన్ని నిరూపించుకున్నాడు. రైల్వేస్ జట్టు కోసం రంజీ ట్రోఫీలో సెంచరీ సాధించాడు. ఐపీఎల్ 18 సీజన్ ప్రారంభమైన మూడో రోజు ఓ కుర్రాడి పేరు మారుమోగిపోయింది. వామ్మో.. ఏంటి భయ్యా ఆ విధ్వంసం అంటూ క్రికెట్ లోకం మొత్తం అతన్ని కీర్తించింది. ఓటమి కోరల్లో చిక్కుకున్న జట్టును ఒంటిచేత్తో బయటికి లాక్కొచ్చి.. గెలుపు రుచి చూపించాడు. సీజన్‌లో ఫస్ట్ మ్యాచ్‌లోనే ఢల్లీ క్యాపిటల్స్‌కు మరుపురాని విజయాన్ని అందించాడు. ఇప్పటికే ఆ కుర్రాడు ఎవరో మీకు అర్థమైపోయి ఉంటుంది. ఎస్.. అతనే అశుతోష్ శర్మ. 210 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే సమయంలో ఢల్లీ క్యాపిటల్స్ 65/5తో తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న సమయంలో అశుతోష్ అద్భుతమే చేశాడు. 31 బంతుల్లో 66 రన్స్ చేసి ఢల్లీ క్యాపిటల్స్‌ను ఒక్క వికెట్ తేడాతో గెలిపించాడు. దీంతో అశుతోష్ శర్మ పేరు క్రికెట్ లోకంలో మారుమోగిపోయింది. ఈ క్రమంలోనే రైల్వేస్ హెడ్ కోచ్ నిఖిల్ డోరు 2024 జనవరిలో గుజరాత్‌తో జరిగిన రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో అశుతోష్ అరంగేట్రం గురించి మాట్లాడాడు. సెలెక్టర్లు అశుతోష్‌ను జట్టులోకి తీసుకోవడానికి ఇష్టపడలేదని, అతనికి బ్యాటింగ్ ఎలా చేయాలో తెలియదని సెలెక్టర్లు అన్నట్లు సంచలన విషయాలను బయటపెట్టారు. అయితే మెంటల్గా ఎంతో స్ట్రాంగ్ ఉండే అశుతోష్ వాళ్లందరూ తప్పు అని నిరూపించాడని అన్నారు. తన రంజీ ట్రోఫీ అరంగేట్రంలోనే, అశుతోష్ సెంచరీ సాధించి, తన జట్టును క్లిష్ట పరిస్థితి నుండి కాపాడి, రెడ్-బాల్ క్రికెట్‌లోకి తన ఎంట్రీని ఘనంగా చాటాడు. రంట్రీ ట్రోఫీ కోసం రైల్వేస్ టీమ్‌లోకి అశుతోష్‌ను ఎంపిక చేయమంటే.. అతనికి బ్యాటింగ్ చేయాలో కూడా తెలియాదు, అతను అడ్డిగుడ్డిగా షాట్లు మాత్రమే ఆడతాడు అని సెలెక్టర్లు అశుతోష్‌ను అవమానించారనే విషయాన్ని ఆయన వెల్లడిరచారు. కాగా, గతేడాది ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్ తరఫున మంచి ప్రదర్శన కనబర్చినా కూడా అశుతోష్‌ను పంజాబ్ కింగ్స్ రిటేన్ చేసుకోలేదు. ఐపీఎల్ మెగా వేలంలో ఢల్లీ అతన్ని కేవలం రూ. 3. 8 కోట్ల ధరకు మాత్రమే కొనుగోలు చేసింది. ఇప్పుడు తొలి మ్యాచ్‌లోనే తన సత్తా ఏంటో చూపించి, తనను అవమానించిన సెలెక్టర్లకు బ్యాట్‌తోనే సమాధానం చెప్పాడు.

# ఇరు జట్లకు కీలకం



నమస్తే వార్త: గౌహతి: ఐపిఎల్‌లో భాగంగా బుధవారం గౌహతి వేదికగా జరిగే మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌తో డిఫెండిరగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్ తలపడుతుం ది. ఇరు జట్లకు కూడా ఈ మ్యాచ్ కీలకంగా మా రింది. రెండు జట్లు కూడా తమ తమ తొలి మ్యాచుల్లో ఓటమి పాలయ్యాయి. బెంగళూరు చేతిలో కోల్‌కతా, హైదరాబాద్ చేతిలో రాజస్థాన్ పరాజయం చవి చూ శాయి. ఈ నేపథ్యంలో గౌహతిలో జరిగే పోరు రెండు జట్లకు సవాల్‌గా తయారైంది. ఈ మ్యాచ్‌లో గెలిచి బోణీ కొట్టాలనే పట్టుదలతో ఉన్నాయి. సన్‌రైజర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ బౌలర్లు విఫలమయ్యా రు. ప్రత్యర్థి టీమ్‌ను తక్కువ స్కోరుకు పరిమితం చేయడంలో సఫలం కాలేదు. అయితే బ్యాటర్లు రాణించ డం రాజస్థాన్‌కు ఊరట కలిగించే అంశంగా చెప్పాలి. సంజు శాంసన్, ధ్రువ్ జురేల్, హెట్‌మెయిర్, దూబే తదితరులు అసాధారణ బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నారు. చెలరేగి ఆడిన సంజు శాంసన్ 37 బంతుల్లోనే 66 పరుగులు సాధించాడు. ఈ క్రమంలో 4 సిక్సర్లు, ఏడు బౌండరీలు బాదాడు. జురేల్ కూడా చెలరేగి ఆడాడు. హైదరాబాద్ బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న జురేల్ 35 బంతుల్లోనే 70 పరుగులు చేశాడు. ఆరు సిక్స్‌లు, ఐదు ఫోర్లు కొట్టాడు. శుభమ్ దూబె కూడా 11 బంతుల్లోనే అజేయంగా 34 పరుగులు సాధించాడు. హెట్‌మెయిర్ కూడా (42) కీలక ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నా డు. అయితే ఓపెనర్ యశస్వి జైస్వాల్, కెప్టెన్ రి యాన్ పరాగ్, నితీశ్ రాణా తదితరులు విఫలం కా వడం జట్టును కలవరానికి గురి చేస్తోంది. ఈ మ్యాచ్‌లో వీరు కూడా రాణిస్తే రాజస్థాన్ బ్యాటింగ్ కష్టాలు చాలా వరకు తీరిపోతాయి.

# గుజరాత్ పై పంజాబ్ విజయం



తొలిఅడుగు, ఐపిఎల్ సీజన్18 లో పంజాబ్ కింగ్స్ శుభారంభం చేసింది. మంగళవారం గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యా చ్‌లో పంజాబ్ 11 పరుగుల తేడాతో విజ యం సాధించింది.తొలుత బ్యాటింగ్ చేసి న పంజాబ్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 243 పరుగులు చేసింది. తర్వాత బ్యా టింగ్‌కు దిగిన గుజరాత్ 20 ఓవర్లలో 5 వికెట్లకు 232 పరుగులు మాత్రమే చేసి పరాజయం పాల్కెంది. ఓపెనర్లు సాయి సుదర్శన్ (74), శుభ్‌మన్ గిల్ (33) శుభారంభం అందించారు. జోస్ బ ట్లర్ (54), రూథర్‌ఫోర్ట్ (46) రాణించినా ఫలితం లేకుండా పోయింది. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్‌కు ఓపెనర్ ప్రియాన్ష్‌ఆర్యా అండ గా నిలిచాడు. గుజరాత్ బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న ఆర్యా 23 బంతుల్లోనే ఏడు ఫోర్లు, రెండు సిక్సర్లతో 47 పరుగులు చేశాడు. అతనికి కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌అండగా నిలిచాడు. ఇక కెప్టెన్ అయ్యర్ తొలి మ్యాచ్‌లోనే అదరగొట్టాడు. అద్భుత బ్యాటింగ్‌తో గుజరాత్ బౌలర్లను ముప్పుతిప్పలు పెట్టాడు. అయ్యర్‌ను కట్టడి చేసేందుకు టైటాన్స్ బౌలర్లు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. విధ్వంసక ఇన్నింగ్స్ ఆడిన అయ్యర్ వరుస ఫోర్లు, సిక్సర్లతో పరుగుల వరద పారించాడు. చిరస్మరణీయ బ్యాటింగ్‌తో అలరించిన అయ్యర్ 42 బంతుల్లోనే 9 భారీ సిక్సర్లు, ఐదు ఫోర్లతో 97 పరుగు లు చేసి అజేయంగా నిలిచాడు. ఈ క్రమం లో సెంచరీకి మూడు పరుగుల దూరంలో నిలిచి పోయాడు. మరోవైపు శశాంక్ సింగ్ కూడా తన మార్క్ విధ్వంసక బ్యాటింగ్‌తో అలరించాడు. చెలరేగి ఆడిన శశాంక్ 16 బంతుల్లోనే 6 ఫోర్లు, రెండు సిక్స్‌లతో అజేయంగా 44 పరుగులు చేశాడు.